# రామయ్య సేవలో రాజమండ్రి మాజీ ఎంపీ అరుణ్‌కుమార్

8వ పేజీలో...




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 11, ఆగష్టు 2023 16 పేజీలు


# గృహలక్ష్మికి తప్పని.. తిప్పలు

- ఆదాయం సర్టిఫికెట్ కోసం మహిళల ఉరుకులు పరుగులు
- కిక్కిరిస్తున్న మీసేవా కేంద్రాలు
- డబ్బులు దండుకుంటున్న దళారులు
- గడువు పెంచాలంటున్న మహిళలు

**ఖమ్మం ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం మహిళలకు వరంగా మారినా ఆ పథకం కింద ఇల్లు దక్కించుకోవాలంటే మహిళలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి చాలా తక్కువ సమయం ఇవ్వడంతో మీసేవా కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. ఈ పథకం కింద సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థికసాయం అందజేస్తుంది. మహిళ పేరు మీద బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు ఇస్తామని మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ప్రభుత్వం ఈ నెల 12 వరకే అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొనడంతో చివరి రోజు గురువారం ఆదాయం సర్టిపికెట్ల కోసం మీసేవా కేంద్రాలకు మహిళలు పెద్ద సంఖ్యలో బారులు తీరారు.

ఈ స్కీం కింద ఆర్థిక సహాయం గడువు తక్కువగా ఉండడంతో ఇన్‌కమ్ సర్టిఫికెట్ పొందడం కోసం నానా ఆగచాట్లు పడుతున్నారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర రూపాయలు వార్షిక ఆదాయం పట్టణాల్లో

2వ పేజీలో...



# వీఆర్‌ఏలకు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉత్తర్వులు

- ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి
- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖలకు కేటాయించిన గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్‌ఏ) పేదలకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో 496 మంది వీఆర్‌ఏలకు వివిధ శాఖల యందు ప్రభుత్వ ఉద్యోగులుగా నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ

2 లో..





## సీటీసీ అదనపు డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన సుభాష్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం పోలీసు కమిషనరేట్ పరిధిలోని సిటీ పోలీసు శిక్షణ కేంద్రం(సిటీసీ) అదనపు డీసీపీగా అత్తలూరి సుభాష్ చంద్రబోస్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 2లో...



## సీఈఐఆర్‌పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ల చోరీ గుట్టురట్టు

- -54 సెల్‌ఫోన్లను రికవరీ చేసిన పోలీసులు
- - వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్

8వ పేజీలో...

# వసతి గృహ ప్రిన్సిపల్, వార్డెన్‌పై కలెక్టర్ ఆగ్రహం

**మహాత్మా జ్యోతిబాపూలే వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ**

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక అల →



8వ పేజీలో...

## గృహలక్ష్మికి తప్పని తిప్పలు

**(మొదటి పేజీ తరువాయి..)**

అయితే రెండు లక్షల రూపాయల వార్షిక ఆదాయం కలిగి ఉండాలని షరతు విధించింది. దీని ప్రకారం మహిళలు ఆదాయం సర్టిఫికెట్ పొందాల్సి ఉంది. ఇప్పటి వరకు చాలా పథకాలకు మహిళలకు ఇన్‌కమ్ సర్టిఫికెట్ తీసుకోవాల్సిన అవసరం రాలేదు. కానీ ఈ పథకానికి ఇన్‌కమ్ సర్టిపికెట్ అవసరం కావడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్‌కమ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి రెండు రోజులు మాత్రమే గడువు ఉండడంతో అంత తక్కువ సమయంలో ఇన్‌కమ్ సర్టిపికెట్ తీసుకోవడం మహిళలకు కొత్త చిక్కులు తెచ్చి పెడుతుంది. దీంతో తప్పని పరిస్థితుల్లో మహిళలు దళారులను ఆశ్రయిస్తున్నారు. సర్టిఫికెట్ పొందిన మహిళలు ఇంటి స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు అది సొంత స్థలమేనని ధృవీకరించేలా ఓటర్ గుర్తింపు కార్డు, ఇంటి పన్ను రశీదు,కరెంట్ బిల్లు, రసీదు, రేషన్‌కార్డు, బ్యాంకు అకౌంట్ తదితర వివరాలను దరఖాస్తు ఫామ్‌తో జత చేయాల్సి ఉంది. ఇవన్నీ చేసుకోవాలంటే వారం రోజులైన పడుతుందని మహిళలు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కనీసం వారం రోజులైనా గడువు పెంచాలని మహిళలు కోరుతున్నారు.

## వీఆర్ఏలకు ప్రభుత్వ ఉద్యోగులుగా నియామక ఉత్తర్వులు

**(మొదటి పేజీ తరువాయి..)**

నిన్నటి వరకు జిల్లాలోని గ్రామాలలో గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్ఏ)గా విధులు నిర్వహించిన 496 మంది వీఆర్ఏలను ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 81 ద్వారా వారి విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, వార్డ్ ఆఫీసర్, రికార్డు అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్, హెల్పర్‌లుగా ప్రభుత్వం నియమిస్తూ చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుందని, దీంతో వీఆర్ఏల గౌరవం పెరగడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని ఫలాల లబ్ది చేకూరుతుందన్నారు. నిన్నటి వరకు రూ.11వేల వేతనం పొందిన వీఆర్ఏలు ఇకపై ప్రభుత్వ ఉద్యోగులుగా వారి పోస్టు ప్రకారం పీఆర్‌సీ పే స్కేల్ ఆధారంగా వేతనం పొందనున్నారన్నారు. ప్రభుత్వ శాఖల్లో నియమితులైన వారు తమ సర్వీసు పది మందికి ఉపయోగపడేలా.. న్యాయాన్ని సహాయ సహకారాలను అందించి ప్రజల మన్ననలను పొందాలని, భవిష్యత్‌లో పదోన్నతులు పొంది అభివృద్ధిని సాధించాలని ఆకాక్షించారు. అనంతరం కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.. జిల్లాలో 610 మంది వీఆర్ఏలు ఉండగా, ఇందులో 61 సంవత్సరాల లోపు ఉన్న 496 మందికి ఇప్పుడు వివిధ శాఖలకు కేటాయించడం జరుగుతుందని, 61 ఏండ్లు పూర్తి చేసుకున్న 114 మంది వీఆర్ఏల కోసం కారుణ నియామకాలు, వారి డిపెండెంట్లకు త్వరలోనే ఇస్తామన్నారు. రాష్ట్రంలో 11వేల వేతనం పొందిన 20500 మంది వీఆర్ఏలు ఇకపై పీఆర్‌సీ ప్రకారం వేతనాలు పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. గ్రామాల్లో వీఆర్ఏలు అందించిన సేవలు వెలకట్టలేనిదన్నారు. సుదీర్ఘ కాలం పే స్కేళ్ళు, ఉద్యోగ భద్రత, విద్యార్హతల ప్రకారం ప్రమోషన్స్ కావాలని ఆందోళనలు చేశారని అన్నారు. జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ.. పరిపాలన, సంక్షేమంలో సమూలమైన మార్పులు తెచ్చారన్నారు. తెలంగాణ బిడ్డలకు ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అనంతరం వివిధ శాఖల్లో నియమితులైన వీఆర్ఏలకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులుగా నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి క్రమబద్ధీకరణ ఉత్తర్వులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాలకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుఆర్, అడిషనల్ కలెక్టర్లు అభిలాష అభినవ్, డి మధుసూదన్ నాయక్, ఇరిగేషన్ సీఈ శంకర్ నాయక్, జెడ్పీ సీఈఓ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీకి గండి



**-గులాబికు గుడ్‌బై చెప్తామనంటున్న ఆరుగురు సర్పంచులు**

**-మండల నాయకులు వల్ల ఈ బీఆర్ఎస్ పార్టీలో మేము పనిచేయలేము ..సర్పంచ్‌లు**

**ఆళ్ళపల్లి, ప్రభాతవార్త :**

మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం వల్ల మండలంలో మొత్తం 12 గ్రామ పంచాయితీలు ఏడు గ్రామ పంచాయితీల సర్పంచులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తామంటూ సిద్ధమయ్యారు. గురువారం మర్కోడు గ్రామపంచాయితీలో సర్పంచులు మాట్లాడుతూ ... మండలంలో టిఆర్ఎస్ పార్టీ నాయకత్వం వల్ల మా సర్పంచ్లకు ఎన్నో అవవమానాలు ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారని దాని వలన మేము ఈ బి ఆర్ ఎస్ పార్టీలో పని చేయటానికి సిద్దంగా లేమని ఎన్నోసార్లు బిఆర్ఎస్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు వివరించిన పట్టించుకోవడం లేదని అందుకే మేము ఈ పార్టీకి రాజీనామా చేస్తున్నామని వారన్నారు. గురువారం నుండి గులాబీ పార్టీకి పనిచేయడం మాతో పాటు మా గ్రామ పంచాయితీలో టిఆర్ఎస్ పార్టీలో పని చేస్తున్నటువంటి కార్యకర్తలు, ప్రజలు పనిచెయ్యరని వారన్నారు. మండలంలో సర్పంచులు మర్కోడు సర్పంచ్ కొమరం శంకర్‌బాబు, నడిమిగూడెం సర్పంచ్ నరసింహారావు, బోటాయికుంట సర్పంచ్ వెంకటనారాయణ, రాఘవపురం సర్పంచ్ ప్రేమకల, అడవిరామారం సర్పంచ్ సత్యవతిలు రాజీనామ చేయబోతున్నట్లు తెలియజేశారు.

## కారులకు ఉన్న టిన్టెడ్ గ్లాస్(సన్ ఫిల్మ్) తొలగించాలి: ట్రాఫిక్ ఏసీపీ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



కార్లకు ఉన్న టిన్టెడ్ గ్లాస్(సన్ ఫిల్మ్) తొలగించాలని, లేకుంటే జరిమానా తప్పదని ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి తెలిపారు. పోలీసు కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ ఆదేశాల మేరకు గురువారం నగరంలో ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పలు కార్ల సన్ ఫిల్ములను తొలగించారు. వాహనాలకు నల్లటి ఫిల్ములు కలిగిన అద్దాలను ఉపయోగించి తద్వారా అత్యాచారాలు, అపహరణలు మొదలైన అసాంఘిక నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో, వీటిని అదుపు చేసేందుకు గానూ వాహనాలకు నల్లటి ఫిల్ముల ఉపయోన్ని సుప్రీం కోర్టు నిషేధించిన విషయం అందరికి తెలిసిందేనని, ఈ మేరకు ఉన్న ట్రాఫిక్ పోలీసులు వాహనాలను తనిఖీ చేసి వాహనాల అద్దాలకు పరిమితులకు మించి టింట్ చేయబడి ఉన్నట్లయితే జరిమానా విధించడమే కాకుండా వెంటనే సన్ ఫిల్మ్‌లను తొలగించడం జరుగుతుందన్నారు. మోటార్ వాహన చట్టం ప్రకారం కారు విండ్ స్క్రీన్(ముందు వైపు అద్దం), రియల్ విండో(వెనుక వైపు అద్దం)లపై 70 శాతం విజువల్ లైట్ ట్రాన్స్ మిషన్(విఎల్‌టి)ను, కారుకు పక్కల ఉండే అద్దాలకు(కారు డోర్లకు అమర్చిన అద్దాలు) 50 విఎల్‌టిని కలిగి ఉండాలని, సాధారణంగా వాహనాలను తయారు చేసే కంపెనీలు ఈ నియమాన్ని దృష్టిలో ఉంచుకొనే అద్దాలను ఉపయోగించడం జరుగుతుందని, కాబట్టి ఫ్యాక్టరీ ఫిట్టెడ్ గ్లాసెస్‌లపై ఏ రకమైన సన్ ఫిల్ములను ఉపయోగించిన అది చట్ట వ్యతిరేకమే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ అశోక్ పాల్గొన్నారు.

## సీటీసీ అదనపు డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన సుభాష్ చంద్రబోస్

**(మొదటి పేజీ తరువాయి..)**

పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 2021 ఏప్రిల్ 6న ఖమ్మం అదనపు డీసీపీ(లా అండ్ అర్డర్)గా బాధ్యతలు నిర్వహించిన సుభాష్ చంద్రబోస్ తాజాగా వెలువడిన బదిలీ ఉత్తర్వుల నేపథ్యంలో సిటీ పోలీసు శిక్షణ కేంద్రం అదనపు డీసీపీగా బాధ్యతలు స్వీకరించారు.

## సరళాదేవికి నివాళులు అర్పించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రజా వైద్యులు డాక్టర్ యలమంచి రాధాకృష్ణమూర్తి గారి సతీమణి సరళాదేవి గారి మృతి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం నగరంలోని వారి నివాసంలో ఉంన ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. డాక్టర్ రాధాకృష్ణమూర్తి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభుషణం, సుడా డైరెక్టర్ రమేష్ గౌడ్, నాయకులు డోన్వాన్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఖబర్దార్ ఐఎన్‌టీయుసీ నాయకుల్లారా

**-అసత్య ఆరోపణలు చేస్తే సహించం**

**-టీపటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఐఎన్‌టీయుసీ యూ నియన్ నాయకులు నరాల నరేష్, విప్లవ్ కుమార్ ఆటో అడ్డాలపై టీపటీయు ఆటో యూనియన్ నాయకులు స్టిక్కర్ల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని మాట్లాడడం సిగ్గుచేటని టీపటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు విమర్శించారు. గురువారం ఖమ్మం వీడీఓస్ కాలనీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నాయకత్వంలో ఆటో కార్మికులు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంతోషంగా ఒక కుటుంబ సభ్యులుగా జీవనం సాగిస్తున్నారని అన్నారు. మీరు ఎన్ని వేషాలేసినా ఆటో కార్మికులు మీ మాటలు నమ్మరు కాబట్టి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని బీఆర్‌టీయు ఆటో యూనియన్ అడ్డాలపై ఉన్నటువంటి డ్రైవర్ల జోలికి వస్తే మీకు తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపటీయు ఆటో యూనియన్ నగర అధ్యక్షుడు వేమా సెల్వరాజ్, నగర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ గుప్తా, టీపటీయు నాయకులు మేష ఆంజనేయులు, ఎస్‌కే.సలీం, బాలకృష్ణ, కుక్కల రామకృష్ణ, ముల్లర్, నాయుడు, అబ్దుల్లా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో హరితహారం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో గురువారం హరితహారం కార్యక్రమంలో భాగంగా సీఆర్‌పీఎఫ్ సిబ్బంది మొక్కలు నాటారు. ఆజాదికామృత్ మహోత్సవంలో భాగంగా సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్‌దార్ ఆదేశాల మేరకు లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న మడోన్న పాఠశాలలో 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఆర్కే చౌరాసియా ఆధ్వర్యంలో సిబ్బంది మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 141 బెటాలియన్ సిబ్బంది మడోన్న పాఠశాల సిబ్బంది, పలువురు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పురుగు మందు సేవించి బాలిక ఆత్మహత్యాయత్నం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన పూనెం శిరీష అనే బాలిక గురువారం పురుగు మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఇంట్లో కుటుంబసభ్యులు మందలించారనే మనస్థాపంతో పురుగుమందు సేవించింది. దీంతో అపస్మారక స్థితిలో ఉన్న బాలికను కుటుంబసభ్యులు, దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించారు. వైద్యసిబ్బంది బాలికకు ప్రాథమిక చికిత్సలు చేసి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# సినీ ఫక్కీలో వివాహిత కిడ్నాప్

- భర్తపై దాడి చేసి భార్యను ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దుండగులు- కులాంతర వివాహమే... కారణమా.?
- నాకు నా భార్యకు వాళ్లతో ప్రాణహాని ఉంది- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

చుంచుపల్లి, ఆగస్టు 10 - ప్రభాతవార్త: మండలంలోని నందాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని హౌసింగ్‌బోర్డు ఖమ్మం కొత్తగూడెం రహదారిపై ఆటోలో వెళ్తున్న భార్యాభర్తలను, భార్య తరుపు బంధువులు కారులో వచ్చి ఆటోను ఆటకాయించి భర్తను చితకబాది భార్యను వారు వచ్చిన కారులో బలవంతంగా ఎక్కించి సినీ ఫక్కీలో వివాహితను కిడ్నాప్ చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. సంబంధించిన వివరాలను బాధితుడు సన్నీ తెలిపారు. బేతంపూడిలోని తమ అమ్మమ్మ, వారి అమ్మమ్మ గారి ఇళ్లు పక్కపక్కనే కావడంతో తరచూ ఆమె అక్కడికి వచ్చి పోతూ ఉండేదని, అక్కడ మా ఇరువురికి పరిచయం ఏర్పడిందని, పరిచయం కాస్త ప్రేమగా మారి గత 13 సంవత్సరాలుగా తాము ఒకరికొకరం ప్రేమించుకుంటున్నామని అన్నారు. అది కాస్త పెళ్లిదాకా వెళ్లడంతో వారి బంధువులు



పెండ్లినాటి ఫొటో

ఒప్పుకోలేకపోవడంతో మే నెలలో నేను మాధవి కులాంతర వివాహం చేసుకున్నామని తెలిపాడు. అప్పుడే నా భార్య వాళ్ల తల్లిదండ్రులు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, అప్పుడు మేము ఇరువురం కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మేమిద్దరం మేజర్లము నా ఇష్ట పూర్తిగానే మేము పెళ్లి చేసుకున్నానని మాధవి తెలిపిందని, అనంతరం అక్కడి నుంచి ఖమ్మంలో భార్యతో కలిసి ఉంటున్నాను. ఈరోజు మాధవి చదివిన వేపలగడ్డలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ప్రాజెక్టు ఫీజు కట్టేందుకు వచ్చి ఫీజు కట్టి కొత్తగూడెంలో టిఫిన్ చేసి ఖమ్మంకు బయల్దేరు దామని ఆటోలో వస్తున్న క్రమంలో హౌసింగ్ బోర్డు ప్రాంతానికి చేరుకోగానే కారులో మాధవి బంధువులు వచ్చి మా ఆటోను ఆపి నాపై మాధవి బంధువులు దాడి చేసి నా భార్యను బలవంతంగా వారు వచ్చిన కారులోనే ఎక్కించు కొని పోయారని తెలిపారు. నిస్సహాయుడైన సన్నీ ఏం చేయాలో తోచక చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌ని ఆశ్రయించాడు. నా భార్యను నాకు అప్పగించాలని, నాకు నా భార్య మాధవి బంధువుల నుంచి ప్రాణహాని ఉందని వాపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఎస్సై ప్రవీణ్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజానాయకుడు వనమాకు బీఆర్ఎస్ నాయకుల ఘన స్వాగతం

### - 500 బైక్‌లతో భారీ ర్యాలీ

సుజాతనగర్, ఆగస్టు 10 - ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. హైకోర్టు అనర్హత వేటు అనంతరం సుప్రీంకోర్టు ద్వారా స్టే తీసుకొచ్చిన సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గంకు విచ్చేస్తున్న వనమా నియోజకవర్గం ప్రారంభమైన నాయకులగూడెం వద్ద ఘనస్వాగతం పలికారు. సుజాతనగర్ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి 500బైక్‌లతో ర్యాలీగా వచ్చారు. దాదాపు 5 వేల మంది కార్యకర్తలతో ఘన స్వాగతం పలికారు. కొమ్ము నృత్యాలు, గిరిజన నృత్యాలు అలరించాయి. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్



కంచర్ల చంద్రశేఖరరావు, వనమా రాఘవ, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఎంపీపీ విజయలక్ష్మీ, ఎంపీటీసీ బత్తుల మానస, పెద్దమళ్ల శోభారాణి, మూడ్ గణేష్, తులసిరెడ్డి, బత్తుల రమేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపిపి జన్మదిన వేడుకలు



తల్లాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, పిఆర్ ఎఈ అశోక్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మండల ప్రజలకు, సన్మానం చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వాణిశ్రీ, తల్లాడ పంచాయితీ ఈఓ. వై. సువర్ణ ఉమ, ఏపిఓ కోటయ్య, కృపావాణి, సిబ్బంది ఏపూరి రామారావు, మేడి రామారావు, దస్తగిరి, వీరయ్య, వెంకటేశ్వర్లు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ శిఖరం శివశంకర్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు10, ప్రభాతవార్త



భారత సామాజిక న్యాయశిఖరం పుంజల శివశంకర్ అని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. గురువారం బిసికాలనీలో శివశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాంశెట్టి ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించిన శివశంకర్ పట్టుదలతో 1952లో న్యాయశాస్త్ర విద్యను చదివి 1980లో సికింద్రబాద్ నుండి కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికయ్యాడన్నారు. 1972లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 25శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కీలకభూమిక పోషించాడన్నారు. 30శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చి బిసి బతుకుల్లో వెలుగులు నింపాడని కొనియాడారు. శివశంకర్ పోరాటంతోనే బిసిల్లో ఎబిసిడి వర్గీకరణ జరిగి నిమ్న కులాలకు న్యాయం జరిగిం దన్నా రు. ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో యువనేతలు పిట్టల శ్రీకాంత్‌పటేల్, రామరాజుఉపేందర్ పటేల్, రావిశెట్టి చంద్రశేఖర్‌పటేల్, మైదం వీరన్న, బాషికర్ల రవి పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



సత్తుపల్లి, ఆగస్టు 09,ప్రభాతవార్త:



బంధువుల ఇంటికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, మార్గం వెంట ఎదురుగావస్తున్న లారీ ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో ఓ యువకుడు మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సత్తుపల్లి మండల, నారాయణపురం గ్రామం వద్ద గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మపేట మండలం, మండలపల్లి గ్రామానికి చెందిన గబ్బిలాల సాయి మనోజ్ (20)తన స్నేహితుడితో ద్విచక్రవాహనంపై బేతుపల్లి మీదుగా వేంసూరు మండలంలోని మర్లపాడు గ్రామానికి బంధువుల ఇంటికి వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. బేతుపల్లి మీదుగా వేంసూరు మండలంలోని మర్లపాడుకు మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా, నారాయణపురం మూలమలుపు వద్ద ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంత సాయిమనోజ్ అక్కడికక్కడే మృతి చెందగా, స్నేహితుడుకి తీవ్ర గాయాలైనాయి. హుటాహుటిన హస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. సాయి మనోజ్ మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నదానం ఏర్పాటు అభినందనీయం



తల్లాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త: అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటి నిర్వహిస్తున్నటువంటి అన్నదాన కార్యక్రమం అభినందనీయం అని ఏపిజివిబి మేనేజర్ శివ సతీష్ అన్నారు. కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని, ఈ కార్యక్రమం ద్వారా వివిధ కార్యకలాపాలపై ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్నటువంటి పేద ప్రజలకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడుతూ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటి అధ్యక్షులు మేడుగు ఆశీర్వాదం, మహజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు దారెల్లి వెంకటేశ్వరరావు, మేడి బసవయ్య, ఇన్నేపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.




## దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ కాంగ్రెస్‌లో చేరిక

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పొంగులేటి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. భద్రాచలంలో జరిగిన ఓ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జడ్పీటీసీ సీతమ్మకు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో ఖమ్మంలో జరిగిన రాహుల్‌గాంధీ సభలో తెల్లం సీతమ్మ తమ్ముడైన డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి పాఠకులకు తెలిసిందే. కానీ దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ మాత్రం అప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోలేదు. కాగా .. పొంగులేటి భద్రాచలం పర్యటన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య, భద్రాచలం డివిజన్ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరింది. ఈ కార్యక్రమంలో బుడగం శ్రీనివాస్, చింతిర్యాల రవికుమార్, పూజారి సూర్యచంద్రరావు, రాయపూడి యేసురత్నం, బత్తుల శోభన్‌బాబు, దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

**-కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు**

అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నుండి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో ఎంపీటీసీలు మద్ది వనజ, సోడి తిరుపతిరావు, మడకం రామారాజు, పూసం ధర్మరాజు, రైతు సహకార సమితి అధ్యక్షులు బత్తుల శోభన్‌బాబు, సర్పంచ్‌లు వర్సా శివరామకృష్ణ, మడకం చంద్రశేఖర్, సొందె నాగమణి, ఉపసర్పంచ్ బూరం మాణిక్యరావు, తెల్లం రామకృష్ణ, మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పూజారి సూర్యచంద్రరావు, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ తోట రమేష్, ఏఎంసీ డైరెక్టర్ కుర్సం లక్ష్మి, మాజీ సర్పంచ్‌లు సోడి రాముడు, సొందె చలపతి, ఉయిక చంద్రయ్య, మత్స్యశాఖ వైస్ చైర్మన్ యంబడి అరుణ్ పాయం వెంకటేష్; శ్యాల సూర్యనారాయణ, నాగుల రామకృష్ణ, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు కొమ్ము రంజిత్, కొండపల్లి పద్మ, పూనెం రాంప్రసాద్, మద్ది రాము, యంపల సంజీవరెడ్డి, తదితరులు ఉన్నారు.

## పేదలందరికి గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలి -సీపీయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడె మండలం లోని పేదలందరికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని నడికుడి గ్రామంలో సీపీయం పార్టీ జనరల్ బాడీ సమావేశం గురువారం మర్సం చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీలకు ఆర్థికంగా వెనకబడిన వారికి మాత్రమే ఇండ్లు మంజూరు చేస్తామని ప్రకటించిందని కులాలు, మతాలు చూడకుండా పేదలందరికి ఇండ్లు మంజూరు చేయాలని, ఇంటి స్థలం ఉన్న వారికి రూ.10లక్షలు, ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని, ధరఖాస్తుకు నెలఖరు గడువు పెంచాలని, ఆదాయ పరిమితి రూ.2లక్షలు వరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీయం పార్టీ నడికుడి శాఖ కార్యదర్శి సోయం కృష్ణమూర్తి, సోయం బాలకృష్ణ, కారం బజారు, కుర్సం రామచిట్టి, బుర్రం దుర్గారావు, మడకం రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సీవీకే రావు చిరస్మరణీయుడు

**-ప్రథమ వర్ధంతి సభలో ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు మాజీ ఎంపీ కుండవల్లి అరుణ్‌కుమార్**

చర్ల, ప్రభాతవార్త ::



ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి సీవీకే రావు చిరస్మరణీయుడని ఆయన ఈ ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారని అటు నాటక రంగంలో, ఇటు రాజకీయ రంగంలో ప్రజలకు ఎంతో సేవ చేయడం అభినందనీయమని మాజీ ఎంపీ ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు కుండవల్లి అరుణ్‌కుమార్ అన్నారు. గురువారం, చర్లలోని శైలజ విహార్‌లో సీవీకేరావు ప్రథమ వర్ధంతి సభ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ప్రారంభించిన అనంతరం జరిగిన వర్ధంతి సభలో మాట్లాడుతూ .. 1977లో తొలిసారిగా మా మిత్రుడు సమీపంలోని సత్యనారాయణపురం గ్రామంలో ఉండడంతో ఆయనకు అనారోగ్యం చేసుకోవడంతో ఈ ప్రాంతానికి రావడం జరిగిందని మరలా ఇది రెండవ సారి అని అన్నారు. తొలిసారి వచ్చిన క్రమంలో ఎటువంటి రోడ్డు మార్గం ఈ ప్రాంతానికి లేదన్నారు. రాజమండ్రి నుండి గోదావరి లాంఛీ ద్వారా దుమ్ముగూడెం చేరుకుని అక్కడి నుండి సైకిల్‌పై ఇక్కడికి రావడం జరిగిందన్నారు. అప్పటికి .. ఇప్పటికి ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని, ఇందుకు ఆనాటి రాజకీయ నాయకుల్లో ఒకరైన సీవీకే రావు కృషి ఎంతో ఉందన్నారు. నాటి ముఖ్యమంత్రి జలగం వెంకళరావుతో తనకున్న సాన్నిహిత్యంతో తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణానికి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన కుమారుడు సీవీకే సతీష్ (హై కోర్టు అడ్వకేట్) తనకు మంచి మిత్రుడని, ఆయన పిలుపుమేరకే ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చాలా మంది ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడినట్లు తెలిసిందన్నారు. ఆనాటి నాయకులకు, ఈ నాటి నాయకులకు కాంగ్రెస్ పార్టీ తల్లిలాంటిదని, అటువంటి పార్టీని కంటికి రెప్పలాగా కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. కాంగ్రెస్ వ్యతిరేక శక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్సే అని అన్నారు. అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. సీవీకే రావు తండ్రి వెంకటాద్రి స్వాతంత్ర్య యోధులుగా సుపరిచితులని, ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకున్న సీవీకే రావు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, అటు కళారంగానికి విశేష సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. తండ్రి వారసత్వాన్ని సీవీకేరావు తనయులు, సీవీ రమణ, సీ.హెచ్.సతీష్‌లు మంచి సేవాభావంతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే పొదెం వీరయ్య, డా.తెల్లం వెంకట్రావు, సీవీకే మనువరాలు తెలుగు మహిళ జాతీయ అధ్యక్షురాలు జోత్స్న, చింతూరు వెంకటరావు, రైతు నరిసంసహారావులు సీవీకే రావు సేవలను కొనియాడారు. అనంతరం అతిథులకు సీవీకే రావు కుటుంబసభ్యులకు మెమోంటోలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు శెట్టి సాంబశివరావు, నీలి నందు, తడికల లాలయ్య, డా.అంబిక శ్రీనివాసరాజు, నల్లపు దుర్గప్రసాద్, కిషోర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడగం శ్రీను, సరెళ్ళ నరేష్, బొలిశెట్టి రంగారావు, రమేష్‌గౌడ్, చిడెం మోహన్‌రావు, చిడెం శివ, సంకా వెంకట్, జవ్వాది రవి, బోరుగడ్డ బసవయ్య, బందారు రామకృష్ణ, భద్రం, చీమలమర్రి మురళీ, దేవభక్తుని రామకృష్ణ, పండు, చీమలమర్రి శ్రీను, మేడిచర్ల కుమార్, అలవాల బాబు, బందారు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద బాధితులకు మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇవ్వాలి

**-గృహ లక్ష్మీ పథకాన్ని అర్హులందరికీ ఏకకాలంలో అమలు చేయాలి**

**-పంచాయతీ కార్యాయాలలో దరఖాస్తులను స్వీకరించాలి**

**-సీపీఎం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, మండల కేంద్రంలో మహా ధర్నా**



చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలంలో గోదావరి వరద బాధితులకు ముంపు లేని మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలను కేటాయించి గృహ లక్ష్మీ పథకం కింద అందరికీ ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించారు. మండలంలో ఇంటి స్థలం లేని పేదలందరికి ఇంటి స్థలాలు కేటాయించాలని, వారందరికీ గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. గృహ లోక్ష్మ దరఖాస్తుల తేదీలను ఆగస్టు 30 వరకు పొడిగించాలని, దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వీకరించే విధంగా కౌంటర్లను ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఆదాయం , కులం సర్టిఫికెట్లను త్వరితగతిన జారీ చేయాలని, గృహలక్ష్మి దరఖాస్తులు కులం, ఆధాయం సర్టిఫికెట్లను అందజేయం కోసం గడువును పొడిగించాలని సిపిఎం డిమాండ్ చేసింది. రేషన్ కార్డు లేని వారికి సైతం గృహలక్ష్మికి అవకాశం కల్పించాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ సమస్యల పరిష్కారం కోసం వందలాదిమంది పేదలు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బిఎస్ రామయ్య భవన్ నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కారం నరేష్ అధ్యక్షతన మండల కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, నియోజకవర్గం కారం పుల్లయ్య మాట్లాడుతూ.. వరద ముంపు బాధితులు అందరికీ ఐదు సెంట్లు ఇంటి స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ధర్నా సందర్భంగా పేదల వద్దకు వచ్చి దరఖాస్తులు తహసిల్దార్ స్వీకరించారు. గోదావరి వరద ముంపు బాధితులకు మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇవ్వడం కోసం ప్రయత్నం చేస్తున్నామని, అందుకోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని, వరద ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని ధర్నా వద్దకు వచ్చిన తహసిల్దార్ హామీ ఇచ్చారు. అన్ని గ్రామపంచాయతీల్లో గృహలక్ష్మీ దరఖాస్తులు తీసుకునే విధంగా కౌంటర్లు ఏర్పాటు చేస్తామని, ఆదాయం, కులం సర్టిఫికెట్లను తర్వాత అందించేందుకు వెసులుబాటు కల్పిస్తామని, అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు కేటాయించే విధంగా జిల్లా కలెక్టర్‌కి నివేదిస్తామని, పేదలందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ధర్నా వద్దకు వచ్చిన తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, బి.రమేష్, పార్టీ మండల నాయకులు మచ్చ రామారావు, పొడువు గంటి సమ్మక్క, తాటి నాగమణి, బందెల చంటి, పామారు బాలాజీ, తాళ్లూరి కృష్ణ, కొమరం కాంతారావు, సత్తం పల్లి సాంబశివరావు, శ్యామల వెంకటేశ్వర్లు, పెద్దపల్లి సర్పంచ్ సమ్మక్క, వరలక్ష్మి, మాజీ ఎంపీటీసీలు సోంది నారాయణ, కనితి నాగేశ్వరరావు, కూసుమంచి వెంకటేశ్వర్లు, కారం నాగేశ్వరరావు, కాక సీత, మడకం సీతయ్య, పెద్దారావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్‌ప్రభుత్వంతోనే అందరికి సముచిత న్యాయం

## -గిరిజన ఆదివాసిసంరక్షణలో బాగంగా'భట్టి' రాత్రిబస- వంగవీడులో సాంప్రదాయనృత్యాలతో స్వాగతం





మధిర,ఆగస్టు10ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసిదినోత్స వాన్ని పురష్కరించుకుని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన గిరిజన ఆదివాసి సంరక్షణ హస్తంలో బాగంగా బుధవారం రాత్రి సిఎల్‌పినేత, నియోజకవర్గ శాసనసభ్యుడు మల్లుభట్టివిక్రమార్క మధిర మండల పరిధిలోని వంగవీడులో రాత్రిబస చేసారు. మధిరలో ప్రభుత్వ కార్యక్రమం బిసిబంధు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలువురిని పరామర్శించారు. అనంతరం వంగవీడు గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామానికి చెందిన బంజారామహిళలు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. రాత్రి పొద్దుపోయేవరకు గ్రామస్తులతో కలిసి వారి సంబురాలలో కాంగ్రెస్‌పార్టీ నాయకులతో పాలుపంచుకున్న ఆయన వారితో కలిసి భోజనం చేసారు. ఈసందర్భంగా ఆయనను కలిసిన గ్రామస్తులు గ్రామానికి చెందిన పలు సమస్యలను ఏకరువుపెట్టారు. తాము కాంగ్రెస్‌పార్టీకి చెందిన వారమన్న ఆలోచనతో ప్రభుత్వ సంక్షేమపథకాల విషయంలో వివక్ష చూపుతున్నారని, ఈప్రాంతంలో అవసరమైన అంతర్గత రహదారులు, సైడుకాలువలను నిర్మించడం లేదని తెలిపారు. అలాగే డబుల్‌బెడ్‌రూంలు ఇండ్ల విషయంలో కూడా తమ పేర్లను జాబితాలనుండి తొలగించారని విన్నవించారు. వీటిపై స్పందించిన ఆయన రాష్ట్రప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టేందుకు ఆకర్షనీయ పథకాలను అమలుచేయాలని ప్రకటనలు చేస్తున్నదని అన్నారు. మరో నాలుగునెలల్లో మనప్రభుత్వం అధికారంలోకి రానున్నదని, ప్రతి పేద కుటుంబానికి రూ.5లక్షలను ఇండ్లకు మంజూరు చేయడం జరుగుతుందని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయనున్నామని, రాజకీయాలకు అతీతంగా సంక్షేమపథకాలను అందరికి అందించేందుకు కృషిచేస్తామన్నారు. అధైర్యపడవద్దని ప్రతి ఒక్కరు పార్టీకి అండగా నిలిచి ప్రజలకు మన కార్యక్రమాలను వివరించాలని, రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషిచేయాలని వారిని కోరారు. భట్టివిక్రమార్క తమ గ్రామంలో తమ ఇండ్లలో రాత్రి బస చేయడం పట్ల బంజారాలు, ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తంచేసారు. ఈకార్యక్రమంలో మండలకమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్, జిల్లా అధికారప్రతినిధి వేమిరెడ్డిశ్రీనివాసరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు చావావేణు, కౌన్సి లర్ కోనాధనికుమార్, కర్నాటిరామారావు, దుంపవెంకటేశ్వర రెడ్డి, అయిలూరిసత్యనారాయణ రెడ్డి, దారాబాలరాజు, చిట్టిబాబు ఎస్టీసెల్ అధ్యక్షుడు, వెంకటరమణనాయక్, రాజేందర్, ఆదివ ూలంశ్రీనివాస్‌లతో పాటు గ్రామకమిటి నాయకులు పలువురు పాల్గొన్నారు.

# రామాలయ భూమిని స్వాధీనం చేసుకుంటాం

## -ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు

మధిర,ఆగస్టు10ప్రభాతవార్త

మధిర పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయానికి చెందిన భూమిని ఆక్రమణలు తొలగించి స్వాధీనం చేసుకుంటామని ఎండోమెంట్‌శాఖ ఇన్స్‌పెక్టర్ సమత తెలిపారు. పట్టణంలోని భరత్‌విద్యాసంస్థల భవనాల ప్రాంతంలో ఉన్న సుమారు 2.17గుంటల భూమిలో ఆక్రమణలు చోటుచేసుకోవడంతో పాటు ఈప్రాంతంలో మున్సిపాలిటీ నిధులతో రహదారి నిర్మాణానికి చర్యలు చేస్తున్న నేపధ్యంలో గురువారం ఎండోమెంట్‌శాఖ అధికారులు సర్వే చేసారు. రికార్డుల ప్రకారం భూమికి సంబంధించిన హద్దులను గుర్తించి, ఆక్రమణలను తొలగించనున్నట్లు సమత తెలిపారు. కాగా కొద్దిరోజుల క్రితమే మున్సిపాలిటీకి, పోలీస్, రెవెన్యూశాఖల అధికారులకు ఆక్రమణలపై ఫిర్యాదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.



ఆలయ చైర్మన్ పల్లపోతుప్రసాదరావు, ఇవో రామకోటేశ్వరరావు, సర్వేసిబ్బంది నాగరాజు, సందీప్, ఆలయ అర్చకులు నారాయణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థికి ఎఐఎస్‌ఎఫ్ పరామర్శ

ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 10



పాఠశాలలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బిసి గురుకుల విద్యార్థి అరవింద్‌ను, అతన్ని తల్లిదండ్రులను ఎఎస్ఎఫ్ నాయకులు గురువారం పరామర్శించారు. పాఠశాలలో ఇటుకులు మీద గాయపడి ఖమ్మం కిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థి అరవిర్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాక్షించారు. తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఎఐస్ఎప్ మండలాధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి , మైనార్టీ గురుకుల పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. అరవింద్ ఆరోగ్యం కుదుట పడేంతవరకు అధికారులే ఖర్చులు భరించాలన్నారు. గురుకులాలకు చైర్మన్‌గా ఉన్న కలెక్టర్ జిల్లాలోని అన్ని గురుకుల భవనాలు పరిశీలించాలని కోరారు. చదువుకునే విద్యార్థితో ప్రమాదకర పనలు చేయిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్‌నాగుల్ మీరా, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 10

రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో గురురవారం ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తమ సమస్యలకు పరిష్కారం చూపినందుకు సిఎంకు కృతజ్ఞత తెలిపారు. రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సుంకర రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు బంధం అచయ్య, మండలాధ్యక్షులు తోట లింగయ్య, మోర్ల ఆశోక్, బూక్యా వరలక్ష్మి, జి.సతీష్, సత్తార్‌మియా, రత్నమాల, నర్మ, రత్నకుమారి, పురుషోత్తంరావు, బడుగు హనుమంతరావు, సైదమ్మ, పద్మ, రమాదేవి, శరత్‌బాబు, రమేష్‌బాబు, సుందర్‌రావు. బి.పద్మ, ఎం.గోపి పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన తహసీల్దార్



ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 10

మహాత్మా జ్యోతీబాపూలే వసతి గృహాన్ని తహసీల్దార్ పున్నం చందర్ గురువారం పరిశీలించారు. విద్యార్ధులతో మాట్లాడుతూ ఎలాంటి పనులు చేయంకుడా చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వసతి గృహంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, బాధ్యతగా మెసులుకోవాలన్నారు. ఎవరూ నిర్లక్ష్యం చేయారాదన్నారు. పరిశీలించిన వారిలో గిరార్ధవర్ గుగులోత్ లక్ష్మణ్, సర్వేయర్ సత్యనారాయణ, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ భవాని, హాస్టల్ వార్డెన్ తదితరులు ఉన్నారు.

అరవింద్‌ను తహసీల్దార్ పున్నం చందర్ గురువారం పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.

# యుటిఎఫ్ స్వరోత్సవ వేడుకలు ప్రారంభం



ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 10

యుటిఎఫ్ ఏర్పడి 50 వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా స్వర్ణోత్సవ సంబరాలను గురువారం మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యుటిఎఫ్ పతాకాన్ని సినీయర్ నాయకులు, రిటైర్డు ఉపాధ్యయులు పిల్లలమర్రి అప్పారావు ఆవిష్కరించారు. జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు మాట్లాడుతూ ంఘం ఆధ్వర్యంలో అనేక విజయాలు సాధించామని, భవిష్యత్తులో సంఘం ఇచేనచ అనేక కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సభ్యులు సద్దాబాబు, మండలాధ్యక్షులు, కార్యదర్శులు బి.ప్రీతం, గుగులోత్ రామకృష్ణ, మండల నాయకులు పుల్లారావు, రంగారావు, చంద్రప్రసాద్, నరసింహారావు, రాణి, నిర్మల, నాగమణి, జి.శ్రీనివాస్, నారాయణ, లవకుశ తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తులు



ముదిగొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త :

ముదిగొండ మండలంలోని గోకినపల్లి గ్రామంకి చెందిన గృహలక్ష్మి పథకానికి 177 ధరఖాస్తులను బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మీగడ శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ముదిగొండ ఆర్ఐ వహిదాకి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ వేముల శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ పెద్దపొంగు రాంబాబు, తోటమళ్ళ గురుమూర్తి, ధరిపల్లి వీరబాబు, ఎస్‌కె నాగులమీరా, మాతంగి నాగేశ్వరరావు, రామకోటి, ఎస్‌కె నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టర్‌ను కలిసిన సీపీఐ కౌన్సిలర్ల బృందం

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఆగస్టు 10 - ప్రభాతవార్త:
జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ప్రియాంకను సీపీఐ కౌన్సిలర్ల బృందం గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువకప్పి సత్కరించారు. మున్సిపల్ ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... మున్సిపాలిటీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి ప్రతీరోజు ప్రజలకు మంచినీళ్లు అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆసరా పెన్షన్లకు ధరఖాస్తులు చేసుకొని వితంతువులు వృద్ధులు ఎన్నో సంవత్సరాలుగా



ఎదురుచూస్తున్నారని అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మజ, మాచర్ల రాజకుమారి, సత్యనారాయణ చారీలు పాల్గొన్నారు.

## గోపాలమిత్రలను పర్మినెంట్ చేయాలి

### - కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన నాయకులు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:



గత 23 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆధీనంలో పశుసంవర్ధకశాఖ, పశుగణాభివృద్ధి సంస్థలో గోపాలమిత్రలుగా పనిచేస్తున్నామని, ఇతర శాఖలోని తాత్కాలిక ఉద్యోగులను ఏ విధంగానైతే గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించారో అదే తరహాలో మాకు కూడా ఉద్యోగ భద్రత కల్పించాలని గోపాలమిత్రలు కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, నరేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను సన్మానించిన కౌన్సిలర్ రాజకుమారి

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఆగస్టు 10 - ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్‌కు ప్రియాంక ఆల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. శాలువ కప్పి పుష్పగుచ్ఛాన్ని అందించారు. వార్డు సమస్యలపై వినతి పత్రం అందించారు. కౌన్సిలర్ మాచర్ల రాజకుమారితో పాటు శ్రీనివాస్‌రెడినడ, బోయిన విజయ్,జమలయ్య, సత్యనారాయణ చారీ తదితరులుపాల్గొన్నారు.

## 13 నుంచి గడపగడపకు గడల కార్యక్రమం

### - విలేఖరుల సమావేశంలో ట్రస్టు సభ్యులు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 10 - ప్రభాతవార్త:
కొత్తగూడెంలోని జనహిత కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ట్రస్టు సభ్యులు వివరాలు వెల్లడించారు. ఈ నెల 13వ తేదీ నుంచి గడపగడపకు గడల కార్యక్రమం ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని అన్నారు. గ్రామాల్లో , తండాల్లో, పంచాయతీల్లో గడప గడపకు గడల కార్యక్రమం ద్వారా గడల ప్రజల్లోకి వెళ్లనున్నట్లు మాదిగ జేఏసీ మోదుగు జోగారావు ప్రకటించారు. కొత్తగూడెం అభివృద్ధి అంటే ప్రజల్లో మార్పు రావాలని, వారి జీవిత విధానంలో మార్పును కోరుకుంటున్నట్లు, ప్రతీ గడపకు చెందిన సమస్యను విద్య, వైద్యం, ఉపాధి లాంటి అనేక ఆర్థిక సమస్యల పరిష్కారం దిశగా అడుగులుంటాయని, ప్రజలందరి ఆశీర్వాదం తప్పక ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జోగారావు, మాలోత్ శివ నాయక్, తేజావత్ సతీష్, సాయికుమార్, వజ్జా వాసు, హర్షద్, కిరణ్ మిట్టపల్లి, ఆరెళ్ల శ్రీను, చర్పా అశోక్, పూదరి శ్యాంకుమార్, సాగర్‌లు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన హోంగార్డుకు సన్మానం

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:



భద్రాచలం యూనిట్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న తమ్మయ్య గురువారం నాడు పదవీ విరమణ పొందారు. ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆయనకు పూలమాల వేసి సన్మానించారు. పదవీ విరమణ పొందిన హోంగార్డు ఆఫీసర్స్ కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని, వారు ఎటువంటి సహాయం కోసం తమను స్వయంగా సంప్రదించవచ్చని, జిల్లాలో పనిచేసే హోంగార్డు ఆఫీసర్లు విధి నిర్వహణలో పోలీసు అధికారులతో సమానంగా పని చేస్తున్నారని, పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తీసుకొస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏఆర్) విజయ్‌బాబు, రిజర్వు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (హోంగార్డ్స్), ఇంచార్జ్ సుధాకర్‌రావు, రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు బీఆర్ఎస్ నేతల సన్మానం

ములకలపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :



మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పుల్లారావును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో గురువారం నాయకులు, ప్రజాప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు. తొలుత ఆయన కార్యాలయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీటీసీ శెనగపాటి మెహరామణి, బీఆర్ఎస్ మండల నాయకులు శెనగపాటి సీతారాములు, బిక్కుమళ్ల సుధాకర్, పొక్కిలి రాజు, అనిల్, వెంకటేశ్వర్లు, వెంకటేష్,ప్రమోద్‌కుమార్, సున్నం బాబూరావు, ఊరపెద్ది వెంకన్న, వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం : సర్పంచ్

ములకలపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :
విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండాలన్నదే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావను అందించడం జరుగుతుందని సర్పంచ్ గౌరి లక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపసర్పంచ్ తాండ్ర అరుణతో కలిసి ఆమె రాగిజావ పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాగి పిండి, బెల్లంతో తయారుచేసిన జావ ఎదుగుతున్న ఆడపిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టి పిల్లలకు పోషక విలువలతో కూడిన రాగిజావ అందించడం అభినందనీయమన్నారు. హెచ్ఎం బి.శంకర్, గ్రామస్థులు గౌరి నాగేశ్వరరావు,పాల్గొన్నారు.

## కేంద్రం ప్రజావ్యతిరేక విధానాలు వ్యతిరేకించండి : సీఐటీయూ

ములకలపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ములకలపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఆశావర్కర్లతో కలిసి అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ దేశంలో సుమారు 150 కోట్ల మంది ప్రజల సంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పచెబుతుందన్నారు. కార్మికవర్గం పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కేంద్రం నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. ప్రజలపై గ్యాస్, నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతం పెంచి ఎనలేని భారం మోపుతుందన్నారు. దేశంలో బీజేపీ మత, అల్లర్లను పెంచి పోషిస్తుందని, ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించి వారికి ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి దుబ్బా ధనలక్ష్మి, కీసరి జయ, సుజాత, నాగలక్ష్మి, లలిత, పావని, తాటి దుర్గ, కుంజా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మాధవి ఆచూకీ కోసం రెండు బృందాలు

### - వివరాలు వెల్లడించిన ఎస్సై ప్రవీణ్‌కుమార్

చుంచుపల్లి, ఆగస్టు 10 - ప్రభాతవార్త:



ఖమ్మం అర్బన్ డిపో ఏరియా నివాసుడైన దూలగుండ సన్నీ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతినగర్ గ్రామానికి చెందిన మాధవి అనే వీరిద్దరు గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 19న హైదరాబాద్‌లో వివాహం చేసుకున్నారు. మాధవి తల్లి అయిన గొగ్గెల ఈశ్వరమ్మ లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో తన కూతురు కనిపించడం లేదని ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదుపై లక్ష్మీదేవిపల్లి మండలం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అనంతరం వీరిద్దరు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిన వివాహ విషయం చెప్పి మరలా హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. ఈ నెల 10వ తేదీన మాధవి ఎంబీఏ చదువు నిమిత్తం వేపలగడ్డలోని అబ్దుల్‌కలాం కాలేజీలో ప్రాజెక్టు ఫీజు కట్టడానికి వచ్చి అక్కడ నుంచి భోజనం చేసేందుకు హోటల్‌కు వెళ్లేందుకు ఆటో ఎక్కారు. కొత్తగూడెం వచ్చే సమయంలో చుంచుపల్లి మండలం హౌసింగ్‌బోర్డు కాలనీ వద్దకు రాగానే ఒక నలుగురు వ్యక్తులు మాధవి మేనమామ వాసం రామకృష్ణ, మాధవి పిన్ని జ్యోతి, మాధవి చెల్లి అనుప్రియ, మరో మహిళతోకలిసి కారులో వచ్చి ఆటోను అడ్డగించి సన్నీని చేతులతోకొట్టి చంపుతామని బెదిరించి మాధవిని బలవంతంగా కారులో తీసుకొని వెళ్లిపోయారు. సన్నీ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. వారికోసం రెండు బృందాలుగా గాలిస్తున్నట్లు ఆయన వివరించారు.

# జన ప్రభంజనంతో వనమా జైత్రయాత్ర...

**- ఐదువేల బైక్‌లతో భారీ ర్యాలీగా వనమాకు అపూర్వ స్వాగతం**

**- విజయోత్సవ యాత్రను తలపించిన వనమా స్వాగత ర్యాలీ**



*కొత్తగూడెం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*

జన ప్రభంజనంతో వనమా జైత్రయాత్ర సూపర్‌డూపర్‌గా సాగిందని నాయకులు తెలిపారు. ఐదు వేల ద్విచక్ర వాహనాల భారీగా ర్యాలీతో వనమాకు అపూర్వ స్వాగతం పలికారు. వేలాది మంది హాజరయ్యారు. ఒక వైపు సుప్రీంకోర్టు స్టే మరో వైపు కేసీఆర్ భరోసాతో ఉగ్రూతలూగిన వనమాదండు వనమా సైన్యం...



జై కేసీఆర్... జై కేటీఆర్... జై టీఆర్ఎస్... జైజై వనమా అంటూ నినాదాలు చేయడంతో కొత్తగూడెం పరిసర ప్రాంతాలు మారుమోగిపోయాయి. విజయోవత్సవ యాత్రను తలపించేలా వనమా స్వాగతం ర్యాలీ జరిగింది. అనర్హత వేటుపై సుప్రీంకోర్టు స్టే తర్వాత తొలిసారిగా కొత్తగూడెం వచ్చిన వనమాకు కనీవినీ ఎరుగని రీతిలో స్వాగతం పలికారు గులాబీ శ్రేణులు. ఓపెన్‌టాప్ జీపుతో దారి పొడవునా ప్రజలకు అభివాదం చేశారు. పోస్టాఫీస్ సెంటర్ విద్యానగర్ సెంటర్లలో గజమాలతో అద్వితీయ స్వాగతాలు పలికారు. క్రేన్లతో భారీ పూలదండను వేసి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. న్యాయం ధర్మం గెలిచిందని, అధర్మం ఓడిపోయిందని కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. 200 మంది కళాకారులు, భారీ ప్రదర్శనలు, గీతాలు, నృత్యాలు హోరెత్తించారు. 30 కిలోమీటర్ల వరకు ర్యాలీ జరిగింది. కొత్తగూడెం, సుజాతనగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి ప్రధాన సెంటర్లలో భారీగా స్వాగత ఫ్లెక్సీలు వెలిశాయి. మీరిచ్చిన అపూర్వ స్వాగతంతో నా జన్మధన్యమైందని వనమా అన్నారు. న్యాయం గెలిచిందని, తెలంగాణ జాతిపిత కేసీఆర్‌కు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే వనమా ప్రజలకు అభివాదం చేస్తూ తన సంతోషాన్ని పంచుకున్నారు.

## ఎమ్మెల్యేకు స్వాగతం పలికేందుకు తరలి వెళ్లిన టీబీజీకేఎస్ నాయకులు

*కొత్తగూడెం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*



సుప్రీంకోర్టులో స్టే సాధించి కొత్తగూడెం వస్తున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు స్వాగతం పలికేందుకు గురువారం టీబీజీకేఎస్ నాయకులు ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు అందరూ బైక్ ర్యాలీగా బయల్దేరి వెళ్లారు. సుజాతనగర్ మండల నాయకులగూడెం వద్ద నుంచి మార్కెట్ యార్డు వరకు బారీ బైక్ ర్యాలీగా ఎమ్మెల్యేను తోడ్కొని అన్నారు. పిట్ సెక్రటరీ ఎండీ సత్తార్‌పాషా జన్మదిన వేడుకలను టీబీజీకేఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూసన వీరభద్రం, కుమారస్వామి, గౌస్, రాజయ్య, సుద్దాల నరసింగం, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర కాలేజీలో ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*

మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రపంచ జీవ ఇంధన దినోత్సవాన్ని పురస్కరించుకొని గోడ పత్రిక పోటీలు (పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్)ను నిర్వహించారు. రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో జీవ ఇంధనాల ఆవశ్యకతను, ప్రాముఖ్యను ప్రిన్సిపాల్ హావీలా వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ వైస్ ఛాన్సలర్ సత్యనారాయణ స్పాన్సర్ చేశారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జే. మాధవి, జిల్లా సైన్స్ ఆఫీసర్ సరస్వతి చలపతిరాజు, శ్రీలత, అనీత, డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ శ్రీదేవి, రమేష్, అంజిని దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.




## కిన్నెరసాని బురద నీళ్లు తాగేదెలా.?

**- కిన్నెరసాని పథకం అస్తవ్యస్తం**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*



ఏ ముహుర్తాన కిన్నెరసాని మంచినీటి పథకాన్ని ప్రవేశపెట్టారో కానీ కొత్తగూడెం ప్రజలకు మాత్రం అది తీవ్ర నిరాశను మిగిల్చిందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. జిల్లాకార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్ల రూపాయలను వెచ్చించి కొత్తగూడెం ప్రజలకు మంచినీరు అందించే కిన్నెరసాని మంచినీటి పథకం పైప్‌లైన్‌లో లీకేజీలతో మంచినీటి సరఫరాల్లో నీరు బురదమయం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ఎంతో సదుద్దేశంతో ప్రవేశపెట్టినప్పటికీ కాసులకు కక్కురినత పడటం వల్ల అసలు ఉద్దేశం నీరుగారిపోతోందని ఆవేదన చెందారు. ప్రజలకు బురదనీరు వస్తుందని, శుద్ధి చేసిన స్వచ్ఛమైన నీటినే అందించాలని అన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. గంధం మల్లికార్జున్‌రావు, శనిగరపు నిరంజన్, మాలోత్ వీరు నాయక్, అల్లకొండ శరత్, కనకరాజులు పాల్గొన్నారు.

## నవభారత్ కంపెనీ సేవలు మరువలేనివి

**- వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎస్పీ వినీత్**

*పాల్వంచ, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*



నవభారత్ కంపెనీ ఆధ్వర్యంలో పరిసర ప్రాంతమైన శేఖరంబంజరలో సురక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. ఈ వాటర్‌ప్లాంట్‌ను ఎస్పీ వినీత్‌రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇది మనందరి ప్లాంట్ అని, దీన్ని జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కంపెనీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## గోపాలమిత్రలను పశు సంవర్ధక శాఖలో విలీనం చేయాలి

*చంద్రుగొండ, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*



గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న తమను పశుసంవర్ధకశాఖలో విలనీం చేయాలని గోపాలమిత్రలు విజ్ఞప్తి చేశారు. గురువారం మండల పశువైద్యాధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. కృత్రిమ గర్భధారణ కార్యక్రమమే కాకుండా నట్టల నివారణ, వ్యాకినసైనేషన్ కార్యక్రమం, రైతులకు పశు గ్రాసములపై అవగాహన కల్పిస్తూ రైతులకు 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నామని, కానీ ప్రభుత్వం తమను విస్మరించిందని అన్నారు. వీఆర్‌ఏలను పశుసంవర్ధకశాఖలో ఓఎస్‌లుగా నియమిస్తున్నారని, తమను కూడా పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ప్రసాద్, సురేష్, రమేష్, నవీన్‌బాబులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో రాస్తారోకో

*జూలూరుపాడు, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*



ఇటీవల కాలంలో విద్యార్థి సంఘాలు మీడియా విద్యాలయాల్లోకి రావొద్దంటూ ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని శాంతియుతంగా సెక్రటేరియట్ ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వంపై డీసీపీ వెంకటేశ్వర్లు బూతు మాటలతో పిడుగుదునఉదలతో, కొట్టిన డీసీపీ వెంకటేశ్వరరావును తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల సవతి తల్లి ప్రేమ కనపరుస్తుందని, విద్యా వ్యాపారంగా మార్చటంలో తెరాస ప్రభుత్వం సహకరిస్తుందని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. ఈ రాస్తారోకోలో జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్, గుగుఓత్ వంశీ, నాగుల్ మీరా, వల్లమల చందర్‌రావు, చాంద్‌పాషా, అభిమిత్ర, పవన్, కొండ హనుమంతరావు, అభి, అనీల్‌కుమార్, గణేష్, నవీన్, రమేష్, సురేష్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*



మండలంలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీ ఇందిరా నగర్‌కాలనీ ప్రాథమిక పాఠశాలకు అనుబంధంగా ఉన్న ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాల భవిత కేంద్రంలో గురువారం ఫిజియో థెరపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐఈ కో ఆరినడనేటర్, జిల్లా విద్యాశాఖ సీఎంవో సైదులు హాజరై మాట్లాడారు. వివిధ రకాల శారీరక రుగ్మతలతో బాధపడుతున్న పిల్లలకు ఫిజియోథెరపీ వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, దివ్యాంగ పిల్లలు ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు శ్రీదేవి, హెచ్ఎం జ్యోతిరాణి, భవిత సెంటర్ టీచర్లు జానకీ, స్వప్న, కేర్ టేకర్ రాధిక పాల్గొన్నారు.

# వసతి గృహ ప్రిన్సిపాల్, వార్డెన్‌పై కలెక్టర్ ఆగ్రహం

**- వసతిగృహం ప్రిన్సిపాల్, వార్డెన్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆర్సీవోకు ఆదేశాలు**

**- మహాత్మా జ్యోతిబాపూలే వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**







**పాల్వంచ, ఆగస్టు 10 - ప్రభాతవార్త:** పాల్వంచలోని మహాత్మా జ్యోతిబాపూలే వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వసతి గృహ పరిసరాలను, విద్యార్థులకు అందిస్తున్న ఆహారపు మెనూను పరిశీలించారు. వసతి గృహ పరిసరాలు అపరిశుభ్రతపై ప్రిన్సిపాల్, వార్డెన్‌పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహనిర్వహణపై ఆర్సీవోతో ఫోన్‌లో మాట్లాడి ఇంత నిర్లక్ష్యం ఎందుకు వ్యవహరిస్తున్నారని, ఆర్సీవోపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశుభ్రతకు మారుపేరుగా ఉండాలని, ఇంత అపరిశుభ్రత నెలకొంటే విద్యార్థులు ఏ విధంగా చదువుకుంటారని విద్యార్థులు చదువుకోవడానికి అనువైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించడం లేదని గమనించిన కలెక్టర్ సదరు ప్రిన్సిపాల్, వార్డెన్‌కు షోకాజ్‌నోటీసులు జారీ చేయాలని ఆర్సీవోను ఆదేశించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని మళ్లీ తాను పరిశీలనకొస్తానని, అప్పట్లోగా మార్పు రాకపోతే విధుల నుంచి సస్పెండ్ చేస్తానని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థుల హాజరు రిజిష్టర్‌ను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట తహసీల్దార్ వినయశీల, సిబ్బంది ఉన్నారు.



## నవభారత్ కంపెనీ సేవలు మరువలేనివి

**- వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎస్పీ వినీత్**

**పాల్వంచ, ఆగస్టు 10 - ప్రభాతవార్త:** నవభారత్ కంపెనీ ఆధ్వర్యంలో పరిసర ప్రాంతమైన శేఖరంబంజరలో సురక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. ఈ వాటర్‌ప్లాంట్‌ను ఎస్పీ వినీత్‌రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ... ఇది మనందరి ప్లాంట్ అని, దీన్ని జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్‌పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ల చోరీ గుట్టురట్టు

**-54 సెల్‌ఫోన్లను రికవరీ చేసిన పోలీసులు**

**- వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్**

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:**



సీఈఐఆర్ (సెంట్రల్ ఎంక్వైరీ ఐడెంటీ రిజిష్టర్) యాప్ ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో మొబైల్స్ పోగొట్టుకున్న వారు 469 మంది ఉన్నారని, వీరంతా సీఈఐఆర్ ద్వారా ఫిర్యాదు చేశారని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన ఫోన్లలో డేటాను బ్లాక్ చేయడం జరిగిందని, దీని ద్వారా డేటా డిలీట్ అవదని, ఫిర్యాదు చేసిన 469 మొబైల్స్‌లో ఇప్పటి వరకు 168 మొబైల్స్ డేటాను సేకరించడం జరిగిందని, అందులో 54 మొబైల్స్‌ను రికవరీ చేయడం జరిగిందని, వాటిని బాధితులకు అందజేయడం జరుగుతుందని చెప్పారు. మిగిలిన మొబైల్స్‌ను త్వరలోనే రికవరీ చేసి బాధితులకు అందిస్తామని చెప్పారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చురల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## మాజీ సింగరేణి ఉద్యోగులు సకాలంలో దరఖాస్తులు చేసుకోవాలి

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేసి పదవీవిరమణ పొందిన, మెడికల్ అన్‌ఫిట్ అయ్యి సీఎంపీఎఫ్ తీసుకుంటున్న మాజీ సింగరేణి ఉద్యోగులు ప్రాంతీయ కమిషనర్ బొగ్గగనులు భవిష్యనిధి కొత్తగూడెం రీజియన్‌వారి సూచన మేరకు సింగరేణి సంస్థ యాజమాన్యం తెలిపిన ప్రకారం తమబ్యాంకు(జాయింటు) అకౌంటును ఫార్మర్ లేదా సర్వైవర్ మోడ్‌కు మార్చుకున్న అనంతరం సంబంధిత దృవపత్రాలను జీఎం కార్యాలయంలో అందజేయాలని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. మార్చుకున్న బ్యాంకు ఖాతా జిరాక్సు కాపీ, విశ్రాంతి ఉద్యోగి, భార్య ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలు-2, పెన్షన్ ఆర్డర్‌కాపీ, పెన్షన్ అకౌంట్ నెంబర్, జాయింట్ పాస్‌ఫోటో సైజు ఫోటులు-3, సీపీఎంఆర్ఎస్ మెడికల్ కార్డు ఉంటే జిరాక్సు కాపీ-1 లేనివారు ఇవ్వాల్సిన అవసరంలేదు. కార్మికులు పనిచేసినటువంటి మైన్స్ ఇప్పుడు లేనట్లయితే జీఎం కార్యాలయం, ఏటీబీసెల్ నందు ఇవ్వవలెనని ఆయన తెలిపారు. ఏరియాలో పనిచేసి పదవీవిరమణ పొందిన మాజీ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో ధరఖాస్తులు అందజేయాల్సిందిగా ఆయన తెలిపారు.

## రామయ్య సేవలో రాజమండ్రి మాజీ ఎంపీ అరుణ్‌కుమార్



**భద్రాచలంకల్చురల్, ప్రభాతవార్త ::** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండవల్లి అరుణ్‌కుమార్ దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు దేవస్థాన ఆవరణలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## గృహలక్ష్మి దరఖాస్తు తేదీని పొడిగించాలి

**- మైనార్టీ ప్రదాన కార్యదర్శి మహమ్మద్ బాబాజీ**



**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:** తెలంగాణ పేద ప్రజల సొంతింటి కల ఇప్పటికైనా నిజమవుతుందా అనే ప్రశ్న ప్రశ్నార్ధకంగా మారిందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బాబాజీ అన్నారు. ఇల్లు లేని పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన గృహలక్ష్మి పథకం చాలీచాలనీ సమయంతో పేద ప్రజలు ఇబ్బందుల్లో పడ్డారని, మూడు రోజుల వ్యవధి గడువులోనే గృహలక్ష్మి పథకం దరఖాస్తులను అందజేయమనడం పేదలకు ఇబ్బందిగా మారిందని, గడువు తేదీని ఆగస్టు 30 వరకు పొడిగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్





**ఖమ్మం, ఆగస్టు 10, ప్రభాతవార్త ః**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం ఐడీఓసీలోని సమావేశ మందిరంలో ఆగస్టు 15స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు అన్ని శాఖలు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన శకటాలను ఏర్పాటు చేయాలన్నారు.డయాస్, జెండా ఏర్పాట్లను సిద్ధం చేయాలని అన్నారు. సౌండ్ సిస్టం, పోడియం, ఇన్విటేషన్, స్పీచ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, డెకరేషన్‌కు సంబందించి మెడికల్ తదితర శాఖల వారీగా అన్ని పకడ్బందీగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాల జారీకి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పోలీస్ శాఖ తరుపున బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వేడుకల సందర్భంగా ఆహ్వాన పత్రికలు అందజేయాలని, ప్రజా ప్రతినిధులకు, జిల్లా అదికారులకు, స్వాతంత్ర్య సమరయోదులకు , ప్రజలకు సిటింగ్ అరెంజ్ మెంట్లు చేయాలని ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు, సిబ్బంది అంతా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోనియమ్మ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

### - మాటల గారడీ కేసీఆర్ పాలనకు ఈ ఎన్నికలతో చరమగీతం పాడాలి

### - మాజీ ఎంపీ, టీకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 ః**
ఆరు దశాబ్దాల తెలంగాణ పోరాటానికి ఎందరో యోధులు తమ ప్రాణాలు త్యాగం చేస్తే చలించిన సోనియమ్మ ఇచ్చిన తెలంగాణాను ఈ రోజు దొంగలు ఏలుతున్నారని ఖమ్మం మాజీ శాశనసభ్యులు, టీకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఆయన గురువారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని హనుమన్ ఫంక్షన్‌హాలు నందు నిర్వహించిన పినపాక నియోజకవర్గస్థాయి కాంగ్రెస్‌పార్టీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. తొలుత నియోజకవర్గంలోని అశ్వాపురం, మణుగూరు మండలాల్లో పర్యటించిన ఆయనకు కార్యకర్తలు, నాయకుల నుంచి ఘనస్వాగతం లభించింది. మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామంవద్ద ప్రారంభమైన భారీర్యాలీలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లాపార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, పినపాక మాజీ శాశనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుతో పాటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌పార్టీ టికెట్ ఆశిస్తున్న పలువురు ఆశావాహులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ పట్టణంలోని సురక్షా బస్టాండ్ వరకు కొనసాగి సభావేధిక అయిన హనుమాన్ ఫంక్షన్‌హాలుకు చేరుకుంది. వేదికపై పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఆశలతో ఏర్పడ్డ తెలంగాణ కేసీఆర్ మాయ మాటలు, గారడీల మూలంగా అభివృద్ధి అంద పాతాళంలోకి వెళ్లిందన్నారు. 9ఏళ్లపాటు ప్రజలకు ఇచ్చిన ఏఒక్కహామీ నెరవేర్చకపోగా.. ఎన్నికలు వస్తున్నాయని ముచ్చటగా మూడోసారి గద్దెనెక్కాలని ఆశతో కొత్తకొత్త పథకాలతో తెలంగాణ ప్రజల ఒట్లకు కేసీఆర్ గాలం వేస్తున్నాడని పొంగులేటి దుయ్యబట్టారు. మద్యం దుకాణాలకు టెండర్లు వేయాలంటే 15రోజులు గడువుపెట్టిన కేసీఆర్, కేవలం 3రోజుల గడువుతో గృహలక్ష్మి పథకానికి ముగింపు పలకడం ఈ తెలంగాణ ప్రభుత్వ దరిద్రపు ఆలోచనకు నిదర్శనంగా నిలుస్తుంద న్నారు. ఆశావాహులందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్‌ను కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చేవిధంగా కష్టపడి పనిచేయాలన్నారు. అధిష్టానం నిర్ణయం మేరకు సర్వేల ఆధారంగా బీఫాం లభిస్తుందని, టికెట్టు ఎవరికి వచ్చినా కాంగ్రెస్ గెలుపుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని ఆశావాహులను ఆయన కోరారు. వేదికపై పాల్గొన్న మాజీ శాశనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, పినపాక నియోజకవర్గ అభివృద్ధిని టార్గెట్ చేస్తూ ప్రభుత్వవిప్ రేగాపై తీవ్రస్థాయిలో విరుచుపడ్డారు. తనహయాంలో తీసుకువచ్చిన నిధులకు కొబ్బరికాయలు కొడుతూ.. 4ఏళ్లపాటు కాలయాపన చేసాడే తప్ప నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక్క పైసా కూడా తీసుకు రాలేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చందా సంతోష్, పోలెబోయిన శ్రీవాణి, బట్టా విజయ్ గాంధీ, కాటబోయిన నాగేశ్వరరావులు కూడా అదేస్థాయిలో ప్రభుత్వవిప్ రేగా కాంతారావును టార్గెట్‌చేస్తూ దమ్ముంటే ఈ ఎన్నికల్లో గెలవాలని సవాల్ విసిరారు. భద్రాచలం ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య మణుగూరులో జరిగిన ర్యాలీ, సభకు హాజరైన ప్రజలను, కాంగ్రెస్ కార్యకర్తల ఉత్సాహాన్ని కొనియాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్తికి 20వేల ఓట్ల మెజార్టీ ఇచ్చిన నియోజకవర్గ ప్రజలు, రానున్న ఎన్నికల్లో 40వేల ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా తుళ్లూరి బ్రహ్మయ్య వ్యవహరించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్యదొర, అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత, మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, మణుగూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు కరివేద వెంకటేశ్వర్లు, సమితిసింగారం ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్, ఉపసర్పంచ్ తరుణ్‌రెడ్డి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.


# సోంపల్లి గ్రామాన్ని సందర్శించిన డీఎల్‌పీఓ పవన్‌కుమార్, డీఎస్‌ఓ ఇమ్మాన్యుల్

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
సోంపల్లి గ్రామాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించిన జిల్లా అధికారులు డిఎల్‌పీఓ పవన్‌కుమార్, డిఎస్ఓ ఇమ్మన్యుల్ బూర్గంపహాడ్ మండలంలోని సోంపల్లి గ్రామాన్ని సందర్శించి వైద్యా శిబిరాన్ని పరిశీలించారు. వైద్యాశిబిరం నందు ప్రజలకు



అందుతున్న తీరును పరిశీలించడం జరిగింది. జ్వపీడితులతో మాట్లాడడం జరిగిందిఇ. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ, డిఎస్ఓ మాట్లాడుతూ.. ప్రజలందరూ జ్వరం వచ్చిన వెంటనే పీహెచ్‌సీకి వచ్చి చికిత్స పొందవలసిందిగా కోరారు. ఇండ్లలో నీరు నిల్వ లేకుండా, లార్వాని అరికట్టడం, పనికిరాని వస్తువులను దూరంగా పడేయడం, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించడం, కాచ్చి చల్లర్చిన నీరు త్రాగడం, జ్వరం వచ్చి తగిన వారందరూ పండ్ల రసాలు, కొబ్బరి బొండాలు, ద్రవా పదార్థాలు అధికంగా తీసుకోమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.లక్ష్మీ సాహితి, ఎంపీఓ సునీల్ శర్మ, హెచ్ఎస్ రమణమూర్తి పాల్గొన్నారు.



# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

### -మురళీ నేతృత్వంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు

### -బహిరంగ సభలో పొంగులేటి కార్యకర్తలకు భరోసా

**చర్ల, ప్రభాతవార్త ::**
కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి నాయకుడిని, కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, మురళిన్న నేతృత్వంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఎంతో ఆనందంగా ఉందని, పార్టీలో చేరిన అందరికి కాంగ్రెస్ పార్టీ భరోసా ఇస్తుందని మాజీ ఎంపీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేరికల కో.కన్వీనర్ పొం పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం సీపీయం పార్టీకి చెందిన చీమలమర్రి మురళి, దేవభక్తుని రామకృష్ణ నేతృత్వంలో మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ సిరిపురపు శివ, సొసైటీ డైరెక్టర్ కొత్తపల్లి శ్రీనివాసరావు అదేవిధంగా సీపీయం, సీపీఐ, టీడీపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి వివిధ గ్రామాల నుండి సుమారు 1000 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ ఉందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. రూ.500ల రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, పక్కా గృహాలు నిర్మించి ఇస్తామన్నారు. 9 ఏండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా విస్మరించిందని, ఎన్నికలకు మూడు నెలల గడువు మాత్రమే ఉండగా అధికార బీఆర్ఎస్ పార్టీలో ఓడిపోతామనే భయం పుట్టుకుందని, అందులో భాగంగా రూ.1లక్ష రుణమాఫీ, రూ.3లక్షలతో గృహలక్ష్మి వంటి పథకం మొదలుపెట్టిందని అన్నారు. ఈ 9ఏండ్ల పాలనలో ఈ పథకాలకు ఎటువంటి నిధులు కేటాయించకుండా తాత్సారం చేసిన కేసిఆర్‌కు ఓడిపోతామనే భయంతోనే హుటాహుటిన హామీలు అమలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినరాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గడ్డు పరిస్థితి ఎదురుకాక తప్పదన్నారు. రాష్ట్రంలో, ఉమ్మడి జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కల్లిబొల్లి మాటలు చెప్పే పార్టీలను వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. గత ఎన్నికల్లో కేవలం 12 రోజుల వ్యవధిలోనే నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని గుర్తు చేశారు. నాపై ఈ ప్రాంత ప్రజలు చూపిన ఆదరాభిమానాలు ఎన్నటికి మరువలేనని, ఈ సారి జరిగే ఎన్నికల్లో మరింత విజయం చేకూర్చాలని కోరారు. అన్ని వేళలా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాసరావు, నల్లపు దుర్గాప్రసాద్, నాగ సీతారాములు, బొలిశెట్టి రంగారావు, రమేష్‌గౌడ్, బోగాల శ్రీనివాసరెడ్డి, సరెళ్ళ నరేష్,అడబాల వెంకటేశ్వరరావు, బండారు రామకృష్ణ, మేడిచర్ల కుమార్, అలవాల బాలు, ఎంపీపీ కోదండరామయ్య, జడ్పీటీసీ ఇర్పా శాంత, ఎంపీటీసీలు మడకం పద్మ, ముత్యాల స్వాతి, సర్పంచ్ ఎలకం నరేందర్, మాతా భద్రం, పండు, కొత్తపల్లి సత్యనారాయణ, కొత్తపల్లి శ్రీనివాసరావు, సుందరి పెద్దిరాజు, సుందరి సురేష్, వెంకటాపురం పీఏసీఎస్ చైర్మన్ జిడెం మోహన్‌రావు, చిడెం శివ, నేతూరి సత్యనారాయణ, దొంతుకుర్తి ప్రభాకర్, పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీకి భారీ ఝలక్

అశ్వాపురం,ఆగస్టు10,ప్రభాతవార్త.

బీఆర్ఎస్ పార్టీకిచెందిన రామచంద్రాపురం సర్పంచ్ కాకా అశోక్ మరికొందరు టిపిసిసి జిల్లా అధ్యక్షులు,భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచారకమిటి కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.గురువారం మధ్యాహ్నం రామచంద్రాపురం పంచాయతీ గరి ఒడ్డులోని సర్పంచ్ ఇంటివద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ సర్పంచులు ఏనుగు కృష్ణారెడ్డి,తెల్లం నాగేశ్వరరావు, వార్డుసభ్యులు కుంజా శ్రీను,ఏనుగు శోభారాణి,బూరెడ్డి స్వాతి,మంచు విజయ,వాంకుడోతు పూర్ణ,నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం డైరెక్టర్ ఏనుగు స్వరూపరాణికి నేతలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.బీఆర్ఎస్ పార్టీపై అసంతృప్తితోనే కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుక్కూరి బ్రహ్మయ్య,ఎంపీపీ ముత్తినేని సుజాత, మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదనరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## వృద్ధులకు నూతనవస్త్రాలు అందజేత

అశ్వాపురం,ఆగస్టు10,ప్రభాతవార్త.



అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత-శ్రీనివాసరావు దంపతుల ద్వితీయ కుమారుడు నిఖిల్ జన్మదినం సందర్భంగా గురువారం సీతారామపురం మానవీయ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు టిపిసిసి జిల్లా అధ్యక్షులు,భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచారకమిటి కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా నూతనవస్త్రాలు అందజేశారు. మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదనరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య,నాయకులు గాదె కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులను సన్మానించిన బీజేపీ నాయకులు

అశ్వాపురం,ఆగస్టు10,ప్రభాతవార్త.



దేశప్రధాని నరేంద్రమోడీ ఆదేశానుసారం బీజేపీ జాతీయ కమిటి పిలుపుమేరకు (మేరీ మాటి-మేరా దేశ్)నన్ను కన్న నేల మన వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా గురువారం బీజేపీ మండలకమిటి ఆధ్వర్యంలో మొండికుంటలో ఉద్యోగవిరమణ చేసిన మాజీ సైనికులను సన్మానించారు.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు,అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ కమిటిసభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశాన్ని కుటుంబంగా భావించి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్న సైనికులవల్లనే మనం ప్రశాంతంగా జీవిస్తున్నామని,దేశానికి వారుచేస్తున్న సేవలకు గుర్తుగా వారిని సన్మానించడం మన బాధ్యతగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తాటిపాములు ఐలయ్య,జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు,మండల ఉపాధ్యక్షులు పాటి వెంకటరెడ్డి,మండల కార్యవర్గసభ్యులు బలబద్ర రామకృష్ణ,మాజీ సైనికులు రుద్ర నాగేశ్వరరావు,బేతం బుల్లెయ్య,బోర అప్పల్‌రెడ్డి,సామ సరిత పాల్గొన్నారు.

## హాస్టల్‌లో హెల్త్‌క్యాంపు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని లంకమల్లారం గ్రామంలోగల టీటీడబ్ల్యు యూఆర్‌జేసీ హాస్టల్ నందు హెల్త్‌క్యాంపు నిర్వహించారు. విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఎక్కువ మంది విద్యార్థులు కళ్లకలకలతో బాధపడుతుండడంతో వారికి ఐడ్రాప్స్, యాంటీ బయాటిక్స్ ఇచ్చినట్లు డాక్టర్ శివకుమార్ తెలిపారు. సీహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు, రాంప్రసాద్, రమేష్, సుమ, విజయ తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :




మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీసాయి నిలయంలో లయన్స్‌క్లబ్ సభ్యులు చింతపల్లి శ్రీరాములు గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పూర్ణచందర్‌రావు, మీరాహుస్సేన్, అడబాల నాగేశ్వరరావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, దోసపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎక్సైజ్ పాలసీపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :



మణుగూరు ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు సీఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో గురువారం నూతన ఎక్సైజ్ పాలసీపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఎరువులు, పురుగు మందులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లతో పాటు లైసెన్స్ వ్యాపారులతో అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు.

## కళాకారుల నృత్యాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

సుజాతనగర్ రూరల్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:



తన ఎన్నిక చెల్లదని చెప్పిన హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చి తొలిసారిగా కొత్తగూడానికి తిరిగి వస్తున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావుకు మండల పరిధిలోని నాయకులగూడెం వద్ద ఘన స్వాగతం పలికారు. ఇందులోభాగంగా కళాకారుల నృత్యాలు అలరించాయి. డప్పు వాయిద్యాలు, కోలాటాలు, గిరిజన సంస్కృతి డాన్సులు, కొమ్ము నృత్యాలు ఇలా 200 మంది కళాకారులు ఎమ్మెల్యేకు ముందు భాగాలో ఉండి నృత్యాలు చేసుకుంటూ ఎమ్మెల్యేను తోడ్కొని వచ్చారు. బంజారాల సంప్రదాయ వేషధారణతో చేసిన నృత్యాలు అబ్బురపర్చాయి.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జూలూరుపాడు, ఆగస్టు 10 - ప్రభాతవార్త:

జూలూరుపాడు సబ్ స్టేషన్ పరిధిలోని 11వ తేదీన సబ్ స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్‌శాఖ ఏఈ ఒక ప్రకటనలో కోరారు.

## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో వనమాకు స్వాగతం

జూలూరుపాడు, ఆగస్టు 10 - ప్రభాతవార్త:

కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సుప్రీంకోర్టులో స్టే తెచ్చుకున్న సందర్భంగా హైదరాబాద్ నుంచి వస్తున్న ఆయనకు మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల మురళి, జిల్లా అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కొట్టి వెంకటేశ్వర్‌రావు, ఎంపి రజాక్, రజాక్, అన్వర్‌పాషాలు పాల్గొన్నారు.

## నూతన మద్యం దుకాణాలకు 68 ధరఖాస్తులు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:



కొత్తగూడెం జిల్లా అబ్కారీ కార్యాలయంలో గురువారం నాడు నూతన మద్యం దుకాణాలకు 68 ధరఖాస్తులు వచ్చినట్లు జిల్లా అబ్కారీ అధికారి జానయ్య తెలిపారు. జిల్లాలోని వివిధ వర్తక వ్యాపారులతో నూతన మద్యం పాలసీ గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. అదే విధంగా తమతమ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో ఎస్‌హెచ్‌వోలు వ్యాపారస్తులతో మద్యం పాలసీ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 4వ తేదీ నుంచి ఇప్పటి వరకు మొత్తం 101 ధరఖాస్తులు వచ్చాయని చెప్పారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ

సుజాతనగర్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:

మండల కేంద్రమైన సుజాతనగర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉదయం రాగిజావను విద్యార్థులకు అల్పాహారంగా కాంప్లెక్స్ హెచ్ఎం మెరుగు శ్రీనివాసరావు అందజేశారు ప్రతీ ఒక్క విద్యార్థి బలవర్ధకమైన, పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని, అప్పుడే ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నేతాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వారంలో మంగళవారం, గురువారం, శనివారం మూడు రోజులు రాగిజావ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.

## గృహలక్ష్మి పథకాన్ని రూ.ఐదు లక్షలకు పెంచాలి




*కురవి, ఆగస్టు10, ప్రభాతవార్త*

గృహలక్ష్మి పథకం కింద ఇల్లులేని వారికి ఇల్లు ఇస్తానని ప్రకటించిన ప్రభుత్వం ఈ పథకాన్ని మూడు లక్షల నుండి ఐదులక్షలకు పెంచాలని సిపియం మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య డిమాండ్ చేశారు. గురువారం ఎంపిడివో, తహశీల్దారు కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గృహలక్ష్మి ధరఖాస్తు గడువును ఒక నెలరోజులకు పెంచాలన్నారు. ధరఖాస్తు ఇచ్చిన ప్రతి ఒక్కరికి రశీదు ఇవ్వాలన్నారు. సిపియం నాయకులపై ఎమ్మెల్యే రెడ్యానాయక్ కక్ష్యసాదింపు చర్యగా డబుల్‌బెడ్‌రూంల అవినీతిపై ప్రశ్నించిన నేరడ సీపియం కార్యదర్శి జంగం ఉప్పలయ్య, సామెల్, మట్టి ఉపేందర్‌తో సహా మరికొందరిపై కేసులు పెట్టి జైలుకు పంపించడం జరిగిందని ఆరోపించారు. ఎమ్మెల్యే సిపియం నాయకులపై కక్షసాదింపు చర్యలను మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మల్సూర్, చల్లగొల్ల మల్లయ్య, తగరం తిరుపతి, కృష్ణయ్య, కిషన్‌నాయక్, జ్యోతిబసు, గణేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల మహిళ సంఘం మండల కమిటీ ఎన్నిక



*సీరోలు, ఆగస్టు10, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం సీరోలు మండల కమిటీని గురువారం నూతనంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ, జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామిలు తెలిపారు. సీరోలు మండల మహిళ అధ్యక్షురాలిగా పుడతం పద్మ, ప్రధాన కార్యదర్శిగా అంగడి ఉప్పమ్మ, కోశాధికారిగా పుట్టబంతి మమత, మహిళ వర్కిగ్ ప్రసిడెంట్‌గా పేరం సుభద్ర, ఉపాధ్యక్షులుగా చర్లపల్లి రమాదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కుంభం ప్రశాంత్, జిల్లా యూత్ అధ్యక్షుడు కోట ఎల్లేష్, యూత్ ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి మహేష్, కుంభం ప్రభాకర్, పుడతం మహేష్, పేరం బాబు తదితరులు పాల్గొన్నారు.

## హలో పద్మశాలి... ఛలో కోరుట్ల....

*గార్ల ఆగష్టు10 ప్రభాతవార్త:*



ఆత్మగౌరవ నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికార సాధన కోసం ఈనెల 13న కోరుట్లలో జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరి(పద్మశాలీ ఆత్మగౌరవసభ)కు రాజకీయ పార్టిలకు అతీతంగా కుటుంబ సభ్యులంతా కదిలి కోరుట్ల సభను విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల రామకృష్ణ కోరారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సంఘం ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతు పద్మశాలి సమాజంలోని ప్రతిఒక్కరు ఇంటి నుండి రోడ్డుపైకి వచ్చి న్యాయం కోసం ఎలుగెత్తి చాటాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆత్మగౌరవ నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీల ఆత్మగౌరవాన్ని నిలుపుకుందామన్నారు. సామాజికంగా, ఆర్థికంగా సాంస్కృతికంగా సృజనాత్మకతకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు లభించిందని, అన్ని రంగాల్లో పద్మశాలీలు ప్రముఖ పాత్రపోషిస్తు రాజకీయరంగంలో మాత్రం వెనకబాటు తనానికి లోనవుతున్నామని ఆవేధనవ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రసాధనకోసం తొలిదశ, మలిదశ ఉద్యమంలో ఆనాడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ క్యాబినెట్, మంత్రి పదవికి రాజీనామా చేశారని, ఆలే నరేంద్ర రాష్ట్రసాధన కోసం కేంద్రమంత్రి పదవీకి రాజీనామ చేశారని, ఉద్యమాల కోసం ఎనలేని త్యాగాలు చేసిన ఘనత పద్మశాలిలకు ఉందని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో వనం ఝాన్సిరాణి ప్రముఖపాత్ర పోషించగా, సిరిపురం యాదయ్య ఉస్మానియా యూనివర్సిటీ వద్ద ఆత్మత్యాగం, వేలాదిమంది పద్మశాలీలతో నిజాం కాలేజీ మైదానంలో పద్మశాలి యువగర్జన సభ, తెలంగాణ సకలజనుల సమ్మెలో పద్మశాలీలమంతా మగ్గాలు రాట్నాలను రోడ్లపై ప్రదర్శించి ఉద్యమించి ఎక్కువ త్యాగాలు చేసి అత్యధికంగా నష్టపోయింది పద్మశాలీలేన్నారు. రాష్ట్రంలో మనకు జరుగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అంటరాని తనాన్ని రూపుమాపడానికి ప్రతి పదన్మశాలి బిడ్డ నడుంబిగించి కదంతొక్కాలని, మనమంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. కోరుట్లలో జరుగు పద్మశాలీ ఆత్మగౌరవ సభకు అత్యధికంగా కదిలి విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గౌరవ అద్యక్షులు కోట ఉత్తరయ్య, నాయకులు చిలకనర్సయ్య, చిలక శ్రీనివాస్, జంగంశ్రీనివాస్, వీరబత్తిని శ్రీనివాస్, తదితరులున్నారు.

## మున్సిపల్ ఎంప్లాయిస్ సెంట్రల్‌ఫోరం నూతన కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్, ఆగస్టు10, ప్రభాతవార్త*





టి.యన్.జి.ఓ అనుబంధం తెలంగాణ ఎంప్లాయిస్ సెంట్రల్‌ఫోరం జిల్లా నూతన కమిటీని గురువారం రాష్ట్ర అడహక్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, కోకన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్రకమిటీ సభ్యులు వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరిపెడ మున్సిపల్ మేనేజర్‌గా ఉన్న మురళీకృష్ణను ఫోరం జిల్లా అధ్యక్షునిగా, మహబూబాబాద్ బిల్‌కలెక్టర్‌గా పనిచేస్తున్న సింగురమేష్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 18మందితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి మహబూబాబాద్ మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, మరిపెడ కమీషనర్ రాజులతో పాటు ఉద్యోగులు అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. తమ ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్, తొర్రూరు మున్సిపాలిటిలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా చరణ్‌గౌడ్

*మహబూబాబాద్, ఆగస్టు10, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన పెరుమాండ్ల చరణ్‌గౌడ్ ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఎన్నికయ్యాడు గురువారం ఆయన మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బాలమూరి వెంకట్, రాష్ట్ర ఇంచార్జ అక్షయ్‌లాకర్, మార్క అభినవ్ గౌడ్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, డాక్టర్ మురళీనాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. నామీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను తూచతప్పకుండా నెరవేరుస్తానని అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్‌పార్టీ ఎన్ఎస్‌యుఐ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానన్నారు.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో బిజెపి విధానాలను ప్రతిఘటించాలి



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు10, ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ప్రతిఒక్కరు ప్రతిఘటించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం మహాపడావ్‌లో భాగంగా కార్మికసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా పౌరులకు ఉన్న ప్రాథమిక హక్కులను సైతం పాతరెస్తుందన్నారు. కుల,మతాల పేరుతో విద్వేశాలను రెచ్చగొడుతుందని, వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను, మతోన్మాద విధానాలను కార్మికలోకం ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు అజయ్‌సారథి, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శులు బిల్లకంటి సూర్యం, హెచ్.లింగన్న, శ్రీధర్, కుంట ఉపేందర్, రేషపల్లి నవీన్, యస్.కె మధార్, కొత్తపల్లి రవి, చంద్రమౌళి, రాజమౌళి, నాగన్న, మల్లయ్య, మల్లేశం, శ్రీనివాస్, భాస్కర్, శ్రావణ్‌లతో పాటు వివిధ రంగాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

---




## అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలి : సిఐ



*గుండాల, ఆగస్టు 10 ప్రభాతవార్త :*

ప్రజలు అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలని ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని గుండాల సిఐ రవిందర్ అన్నారు. ఆళ్ళపల్లి మండలం గుండాల పోలీస్‌స్టేషన్ పరిదిలోని అడవిరామవరం గ్రామంలోని గుత్తికోయలు నివసించే పల్లెను గురువారం సిఐ రవీందర్, ఎస్ఐ రాజశేఖర్‌లు తమ సిబ్బందితో సందర్శించారు.



గ్రామస్తులతో వారు మాట్లాడుతూ పిల్లలను గురుకులాల్లో చదివించాలనినాణ్యమైన విద్యద్వారా సమాజంపై అవగాహన కలుగుంతుందని మంచి చెడులు తెలుస్తాయని ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు. పిల్లలకు పుస్తకాలు పెన్నులు అందజేసారు. ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అనారోగ్యానికి గురైతే ఆస్పత్రిలో చూయించుకోవాలని నాటువైద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. అభివృద్ధికి ఆటంకం కలిగించే అసాంఘిక శక్తులకు సహకరించవద్దని ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారం చూపుతామని అన్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాంబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

*మరిపెడ, ఆగస్టు10, ప్రభాతవార్త*

గ్రామాలతోపాటు మారుమూల గిరిజన తండాల సంపూర్ణ అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం గుడిపూడి నవీన్‌రావు అతిథిగృహంలో ఎల్లారిగూడెం, జరుపులతండాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు విశేష కృషిచేసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను ఆయా గ్రామాల ప్రజలు శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గిరిజనులు సంపూర్ణంగా సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందడానికి 500జనాభా కలిగిన గిరిజన తండాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత సిఎం కేసీఆర్‌దే అన్నారు. చిన్న గ్రామపంచాయతీలతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రామడుగు అచ్యుతరావు, బీచురాజుపల్లి సర్పంచ్ నాతి కృష్ణ, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనాన్ని అమలు చేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు10, ప్రభాతవార్త*

ఆశావర్కర్‌లకు ఇచ్చే వేతనాన్ని ఫిక్స్‌డ్ వేతనంగా మార్చి అమలు చేయాలని బిఆర్‌టియు అనుబంధం తెలంగాణ గ్రామీణ ఆరోగ్యకార్యకర్తల సంఘం గౌరవ అధ్యక్షురాలు మారెపల్లి మాధవి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రి నుండి ర్యాలీగా వెళ్లి డియంహెచ్‌వోకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సంధ్బంగా ఆమె మాట్లాడుతూ.. ఆశా వర్కర్‌లకు పనిబారం తగ్గించాలని, ఆశావర్కర్‌లు డెలివరి కేసులతో వచ్చిన సమయంలో ఆశలకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. జీవితభీమా సౌకర్యం కల్పించాలని, ఒపి డ్యూటీలు సబ్‌సెంటర్‌లలో వేయించకూడదన్నారు. ఇప్పటికైనా సంబందిత సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు రేణుక, ప్రధాన కార్యదర్శి మహేశ్వరి, వర్కింగ్ ప్రసిడెంట్ పి.రజిని, ఉపాధ్యక్షురాలు అనిత, సహాయ కార్యదర్శి వినోద, కాలేశ్వరి, ఉపేంద్ర, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మొండివర్రెలో పల్లెపల్లెకు ఇందిరమ్మ బాట



*దమ్మపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
మండలంలోని మొండివర్రె పంచాయతీలో టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి పల్లె పల్లెకు ఇందిరమ్మ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ క్రమంలో ఇంటింటికి తిరుగుతూ ఇందిరమ్మ బాట కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. ఇందులో ప్రధానంగా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రూ.500లకే గ్యాస్ సిలెండర్, రూ.4వేల నిరుద్యోగ భృతి, వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.4వేల పింఛన్, ఇందిరమ్మ ఇంటికి రూ.5లక్షల సహాయం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.5లక్షలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్, పోడుసాగుదారులందరికి హక్కుపత్రాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, పొదిలి జ్యోతి, కూకలకుంట నాగబాబు, ఎండి జానీ, కుమార్, శ్రీను, రాజశేఖర్, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన తహాశీల్దార్ ముజాహిద్



*దమ్మపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావును దమ్మపేట తహాశీల్దార్ ముజాహిద్ గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తహాశీల్దార్‌గా ముజాహిద్ ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలో ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్ళి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహేష్‌బాబు పుట్టిన రోజు వేడుక



*దమ్మపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని మందలపల్లి ఎస్సీ కాలనీలో సినీ నటుడు ప్రిన్స్ మహేష్‌బాబు పుట్టిన రోజు వేడుకలను అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహేష్‌బాబు అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. మహేష్‌బాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్‌బాబు అభిమానులు దారా శ్రీనివాసరావు, విష్ణు, లక్ష్మణ్, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

*కామేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :*
ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బోధకాలు నివారణపై అవగాహన కార్యక్రమంను గురువారం నిర్వహించారు. బోధకాల వ్యాధి, నివారణ చర్యలు, తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. బాలికలకు నులిపురుగుల నివారణకు గాను ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తనూష, హెచ్ఇవో బి.దూప్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్ ఎం.రాజు, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య, ఇన్‌చార్జీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం:జారె



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రావడం ఖాయమని అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్త మామిళ్ళవారిగూడెం గ్రామంలో హలో శుభ సాయంత్రం కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలను వివరించారు. మన మందరం కలిసికట్టుగా పనిచేయుటకు సిద్దంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, పల్లేల రామలక్ష్మయ్య, నండ్రు రమేష్, అల్లాడి రామారావు, శింగలదేవి కనకం, వీర్నాల శ్రీను, వగ్గెల హేమంత్, తుట్టి మహేష్, వెంకటరమణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులను విస్మరిస్తే ప్రజా ఉద్యమాలు తప్పవు

*కామేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*





గిరిజన ఆదివాసీ సంరక్షణ హస్తం కార్యక్రమం కొర్రతండాలో నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి సంత్ సేవాలాల్ మహారాజ్, భారతరత్న ఇందిరాగాంధీ, అంబేద్కర్, ఆదివాసీ ముద్దుబిడ్డ, పోరాటయోధుడు కొమరం భీంల చిత్రపటానికి పూలమాలలు వేస నివాళులర్పించి, స్వతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ ఆదివాసీ గిరిజన ప్రాంతంలో ఉన్న వారందరికి మేమున్నామని కాంగ్రెస్ పార్టీ భరోసా కల్పిస్తూ రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి వచ్చిన పిమ్మట ఎవరైతే పోడు వ్యవసాయం చేసుకుని గిరిజనులు ఉన్నారో...? వారందరికి సుమారు 10 ఎకరాల వరకు పోడు భూమి పట్టాలు ఇస్తామని, ఆదివాసీ గిరిజనుల జోలికి బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు వస్తే తగిన బుద్ధి చెప్పటం ఖాయమని అన్నారు. ఆదివాసీ గిరిజన తెగలకు రావాల్సిన అభివృద్ధి ఫలాలను నేరుగా వారికి అందించాలన్నారు. గిరిజనులతో కలిసి భోజన చేశారు. అనంతరం కొర్రతండా సర్పంచ్ అజ్మీర అర్జునా ఇంట్లో పల్లె నిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో రెడబోతు గోపిరెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణ, రాయల లక్ష్మయ్య, భూక్యా లాలు, కొర్రా రాములు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అజ్మీరా సక్రు, అజ్మీర రామ్‌దాస్, అజ్మీర ఉక్య, నల్లమోతు వెంకటనర్సయ్య, దేవుళ్ళ రామకృష్ణ, చల్ల మల్లయ్య, మాలోత్ బావుసింగ్, గండు సాగర్, భాను, రమేష్, సీతారాములు, స్దానిక గిరిజన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## 108,102 నూతన వాహనాల రాకతో తొలిగిపోయిన అవస్థలు

*కామేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ మండలమైన కామేపల్లికి




108,102 నూతన వాహనాలను మంజూరు చేసింది. నూతన వాహనాలను కొనుగోలు చేసి సరఫరా చేసింది. దీంతో అవి కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని సేవలను అందిస్తున్నాయి. సర్కార్ అత్యవసర వైద్య సేవలు అందించేందుకు నూతన వాహనాలను మంజూరు చేయడం పట్ల మండల ప్రజలు, రోగులు, గర్భిణీ మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కామేపల్లి పీహెచ్‌సీ కేంద్రంగా ఆ వాహనాలు కామేపల్లి మండలంతో పాటు కారేపల్లి మండల ప్రజలకు కూడా తమ సేవలను అందిస్తున్నారు. కాగా నూతన వాహనాల రాకతో రోగులు, ప్రజల అవస్థలు తొలిగిపోయాయి.







## గృహలక్ష్మీ కి 3000 ధరఖాస్తులు

*దమ్మపేటరూరల్,ఆగష్టు 10 ప్రభాతవార్త :*
మండలంలోని అన్ని వర్గాల ప్రజలు గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తులు చేసుకుంటే ఇప్పటికే 3వేలకు పైగా ధరఖాస్తులు అందినట్లు సమాచారం. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి నియోజకవర్గానికి 3000 ఇండ్లను మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విధంగా చూస్తే నియోజకవర్గంలో 5 మండలాల ప్రజలు ఉన్నారు. మండలానికి 600 ఇండ్లు కేటాయించినట్లు అవుతుంది. ఒక్కమండలంలో 30 పంచాయితీలో ఉన్నాయనుకుంటే ఒక్కో పంచాయితీకి 20 ఇండ్లు మాత్రమే అవకాశాన్ని కలిగియుంటాయి. ఈ వి కూడా వివిద రకాలుగా రిజర్వేషన్‌ల కోటాలో కేటాయించబడతాయి. దీనికోసం మండలంలో దాదాపుగా 3వేల పైచిలుకు అర్జీదారులు ధరఖాస్తులు వచ్చినట్లు సమాచారం.

## ఇండ్లలోనే ఎరువుల అమ్మకాలు

*దమ్మపేటరూరల్,ఆగష్టు 10 ప్రభాతవార్త :*
రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు ప్రభుత్వ లైసెన్సు పొందిన దుకాణములందే విక్రయించాల్సి ఉంటుంది. అధికారుల కళ్ళుగప్పి రైతులకు ఎరువులను, పురుగుమందులను ఇంటి వద్ద విక్రయిస్తున్న ఘటన మండలంలో చోటుచేసుకుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మల్కారం గ్రామంలో ఓ గిరిజనేతర కుటుంభ యజమాని గత కొన్ని సంవత్సరాలుగా యదేశ్చగా ఎరువులను విక్రయిస్తున్నాడని రైతులు ఆరోపిస్తున్నారు. ఎరువులు మండల కేంద్రంలోని ఓ దుకాణ యజమాని నుండి అక్కడకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. రైతు కొనుగోలు చేసిన ఎరువులకు సరిపడా రైతువద్ద భూమి విస్తీరణం ఉందా...? లేదా..? రైతు ఆధార్‌కార్డు ..? తదితర అంశాలన్నీ పరిగణనలోకి తీసుకొని దుకాణదారు ఎరువులు విక్రయించాలి.. మల్కారం గ్రామంలో విక్రయిస్తున్న ఎరువులకు బిల్లులు ఉంటాయా..? లేవా..? నకిలీ ఎరువులు గనుక ఐతే రైతులకు పంటనష్టం ఎవరు ఇస్తారనేది ముఖ్యవిషయం. ఎవరైనా ఇన్ని ఎరువులు ,పురుగుమందులు మీ కెందుకు...? అని ఆ యజమానిని అడిగితే పదుల సంఖ్యలో వివిద రకాల వ్యవసాయం తనకుందని, అన్నింటినీ తీసుకువచ్చి స్టాకు పెట్టుకుంటానని సమాధానం ఇస్తారట. తాను నివాసం ఉంటున్న ఇంట్లో వాటిని నిల్వ చేయకుండా దూరంగా ఉన్న పాత పెంకుటింట్లో నిల్వ చేసి ప్రతిరోజు ఉదయం రైతులకు విక్రయిస్తుండాడని రైతులు చెపుతున్నారు. అదే గ్రామంలో ఉన్న కొన్ని కిరాణాషాపులలో కూడా యూరియా ఇతర ఎరువులు విడివిడిగా అమ్ముతున్నారని మరికొందరు రైతులు సమాచారం అందించారు. వ్యవసాయాధికారులు ఈ విషయంపై పూర్తి సమాచారం సేకరించి తగు చర్యలు తీసుకుంటారని రైతులు ఆశిస్తున్నారు.

## మారుమూల గిరిజన గ్రామంలో ఆరోగ్యశిబిరం



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:*
మండలంలోని అత్యంత మారుమూల గిరిజన గ్రామమైన ఉడుములబండలో గురువారం ఆరగ్యశిబిరం నిర్వహించారు. అశ్వారావుపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రస్తుతం జ్వరాల సీజన్ కావున ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, దోమ తెరలు తప్పకుండా వినియోగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన వేడి నీటిని త్రాగాలను సిబ్బంది సూచించారు. అనంతరం గృహ సముదాయాల్లో పర్యటించి ఆరోగ్య అవగాహన కల్పించి దోమల మందును పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ రాజు, పర్యవేక్షకులు శ్రీనివాస్, ఎంటిఎస్ విజయ్‌రెడ్డి, ఆరోగ్య సహాయకులు సత్యనారాయణ, చెల్లమ్మ, ఆశా కార్యకర్త సుభ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నిద్రలో గిరిజనులతో మమేకమైన రాందాస్‌నాయక్

**ఆదివాసీల సమస్యలు కాంగ్రెస్‌తోనే సాధ్యం**

**జమాలపల్లిని దత్తత తీసుకుంటాం....**

కారేపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :

ఆదివాసీల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని పీసీసీ సభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి జమాలపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. నిద్ర చేసి ఉదయాన్నే ఆదివాసీ కుటుంబాల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేద ప్రజల బ్రతుకులు బాగుంటాయన్నారు. గతంలో కాంగ్రేష్ ప్రభుత్వ పాలనలో ఇందిరమ్మ ఇల్లు అనేక లక్షల మందికి నిర్మాణం చేపట్టి ఇచ్చారన్నారు. నేడు ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు హామీ నెరవేర్చడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఇందిరమ్మ ఇల్లు అనేక లక్షల మందికి



నిర్మాణం చేపట్టి ఇచ్చారన్నారు. నేడు ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల హామీ నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆదివాసీల ప్రధాన సమస్యల పోడు భూములకు శాశ్వత పరిష్కారం చేస్తుందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక ఆర్థికంగా తీవ్ర నష్టాల పాలవుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెట్టుబడి సాయం కింద ప్రతి ఎకరాకు రూ. 15వేలను అందజేస్తుందన్నారు. అదే విధంగా రూ. 2లక్షలు రుణమాఫీ చేయడంతో పాటు రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు. గ్రామంలో శిథిలావస్థకు చేరిన పాఠశాలను ఆయన పరిశీలించారు. ఆ తర్వాత గ్రామస్తులను కలిసి ఇండ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్‌నాయక్, ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ మేదర టోనీ, బీసీ సెల్ అధ్యక్షుడు బోళ్ళ రమేష్,జిల్లా ఎస్టీ సెల్ నాయకులు భీముడు, కిసాన్ సెల్ మండల నాయకుడు కడియాల సుదాకర్, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, జానీ, సీనియర్ మండల నాయకురాలు నాగవేణి, కుమారి, గుగులోత్ కళ్యాణ్, రవీందర్, వైరా టౌన్ ప్రెసిడెంట్ సీతారాములు, వైరా ఎస్టీ సెల్ నాయకుడు రాము, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి, అశోక్, స్థానికులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆదివాసీ బిడ్డలతో సాంప్రదాయ నృత్యాలు చేస్తూ, ఉత్సాహాన్ని నింపిన రాంమూర్తి నాయక్

**నేలపై సేదదీరిన రాంమూర్తి**

**కాంగ్రెస్‌తోనే పోడు భూములకు శాశ్వత పరిష్కారం**

కారేపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పోడు భూములకు శాశ్వత పరిష్కారం అందజేస్తుందని టీపీసీసీ సభ్యులు దారావత్ రాంమూర్తినాయక్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్స వ సందర్భంగా సింగరేణి మండలం చిన్న మడంపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జల్, జంగిల్, జమీన్ అనే నినాదంతో గిరిజనుల కొరకు గిరిజన పక్షాన అనేక ఉద్యమాలు చేసిన ఉద్యమాకుడు కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళ్ళులర్పించి గిరిజనుల కొరకు ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ప్రశాంతమైన



వాతావరణంలో పోడు భూములు దున్నుకుంటూ తమ సాంప్రదాయ రీతిలో జీవన శైలిని ఆదివాసీలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుత బీఆర్ఎస్ బీజేపీ పాలనలో గిరిజన బిడ్డలు ప్రశాంతత కోల్పోయారని, పోడు భూముల సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కారణమైన బీఆర్ఎస్ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంతోనే మన ప్రశాంతమైన జీవితం మనకు లభిస్తుందని తెలిపారు. రైతులకు కౌలు రైతులకు రూ. 1వేలు పెట్టుబడి సాయం చేస్తుందని, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తుందని, వృద్ధులకు రూ. 4వేలు పెన్షన్ అందజేయడంతో పాటు రూ. 2లోల రైతు రుణమాఫీ సమకూరుస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే నిజమైన బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం గిరిజన సోదర సోదరీమణులతో కలిసి గిరిజన సాంప్రదాయ నృత్యాలను చేసి ఆనందాన్ని వ్యక్త పరిచారు. వారితో పాటు కలిసి విందు భోజనంలో పాల్గొని గిరిజన సోదరులు ఏర్పాటు చేసిన పలహారాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర వమిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఈసం రాములు, ఎంపీటీసీ భుక్యా పార్వతి, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, గుండ్ల జగన్నాథం, మాజీ సర్పంచన ధరావత్ భద్రునాయక్, పులసం భద్రు, సింగరేణి మండల మహిళా అధ్యక్షురాలు ఈశాల చాయాదేవి, బుగ్గా సురేందర్, మోకాళ్ళ బక్కయ్య, కోటయ్య, నర్సింహారావు, కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు , స్థానిక గ్రామ దొర, పటేల్, వమహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 50మంది లబ్దిదారులకు బీసీ బంధు చెక్కులు అందజేత

కారేపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :

సింగరేణి మండలంలో వివిధ గ్రామ పంచాయితీలకు చెందిన 58 మంది లబ్దిదారులకు బీసీ బందు చెక్కులను వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ అందజేశారు. ఎమ్మెల్యే వైరా క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడా కూడా బీసీల కోసం ఇలాంటి పథకం లేదన్నారు. ప్రతి వెనుకబడిన కుటుంబానికి పూర్తి పారదర్శకంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. ఈ మొత్తాన్ని కులవృత్తులకు అవసరమైన ముడి సామాగ్రి కొనుగోలుకు వినియోగించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. వీరందరికి విడతల



వారీగా ప్రభుత్వ సాయం అందుతుందన్నారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే త్వరలోనే మళ్ళీ ధరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. ఇది నిరంతరం ప్రక్రియ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో అనేక వృత్తుల్లో కార్పొరేట్ సంస్థలు ప్రవేశించగా, తెలంగాణలో కులవృత్తులు అంతరించిపోయే దుస్థితికి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వాలు కూడా ఆదుకోకపోవడంతో వృత్తి పనులు నడువక, ఆదాయం రాక అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కుటుంబ పోషణ భారమై అనేక మంది వృత్తులను వదులుకొని వలస వెళ్ళారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పేదబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మండల టీఆర్ఎస్ పార్టీ బీసీ సంఘం అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, ఎండి అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి కులవృత్తులకు రూ.లక్ష చెక్కులను పంపిణీ

వైరా,ఆగస్ట్10,ప్రభాతవార్త:

వైరాలో ఎస్‌వీఎస్ గార్డెన్స్‌లో వైరా మున్సిపల్ కమీషనర్ అధ్యక్షతన జరిగిన బిసి కులవృత్తులు వారికి లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్ బిసి సంక్షేమ శాఖ ఈడి జ్యోతితో కలిసి ఐదు మండలాలు, వైరా మున్సిపాలిటీకి సంబంధించి కులవృత్తి లబ్దిదారులకు రూ.2.92కోట్లు చెక్కులను 292 లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ కుల వృత్తులకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని, బిసిల్లోని కులవృత్తులను నమ్ముకొని బ్రతుకుతున్న వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం చారిత్రాత్మకం అన్నారు. కూలీలుగా జీవనం సాగిస్తున్న అనేక



మంది వృత్తిదారులను ఓనర్లుగా మార్చేందుకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించే పథకానికి శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఆదివాసీ కమిటీలకు వారినే నియమించాలి



కారేపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగానికి ఆదివాసీ పేరు ఉంటే కమిటీలకు ఆదివాసీలను నియమించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు అన్నారు. సింగరేణి మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ.... 1976 అత్యవసర సమయంలో కాంగ్రెష్ పార్టీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 242 అనుసరించకుండా రాజ్యాంగ విరుద్ధంగా ఆర్డినెన్స్ ద్వారా కేవలం 149తాత్కాలిక జీవోలు తీసుకువచ్చి పార్లమెంట్ సమావేశంలో చర్చలు లేకుండా ఎస్టీ రిజర్వేషన్ బిల్లును అడ్డదారిలో తెచ్చి వలస వాదులైన లంబాడాలను ఎస్టీ అని చెప్పి ఇన్ని సంవత్సరాలుగా చలామణి చేయిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగానికి ఆదివాసీ పేరు ఉంటే అట్టి విభాగానికి అధిపతిగా ఆదివాసీ వ్యక్తులను నియమించాలని లేనిచో ఆదివాసీ అనే పదాన్ని తొలగించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ ఆదివాసీ ఛైర్మన్‌గా ఉన్న బెల్లయ్య తొలగించావరన్నారు. నాయకులు పున్నెం శివరాం, ఈసం భాస్కర్, చీమల శ్రీనివాస్, జబ్బా శివ, ఆలెం రాజేష్, అన్వేష్, సనప సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళ సారమ్మకు రూ.10వేలు ఆర్థిక సహాయం



వైరా,ఆగస్ట్10,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ 6వ వార్డు పరిధిలోని లీలాసుందరయ్య నగర్‌కి చెందిన వేమూరి సత్యనారాయణ, వేమూరి స్వరూపరాణి దంపతుల కుమారులు వేమూరి సుధీర్, వేమూరి అజయ్ సహకారంతో వైరా మండలం ఖానాపురం గ్రామానికి చెందిన నిరుపేద మహిళ సారమ్మకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భర్త చనిపోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సారమ్మ కుటుంబానికి మానవత్వంతో ధాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, కొటేరు శివారెడ్డినడ, కొటేరు మాధవి, మిట్టపల్లి నాగభూషణం, గుత్తా పద్మజ, గుత్తా దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం తనిఖీ



పెనుబల్లి, ఆగస్టు 09, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ నాణ్యత ప్రమాణాలను అంచనా వేసేందుకు ఢిల్లీ నుండి ఇద్దరు వైద్యులతో కూడిన తనిఖీ బృందం బుధవారం, గురువారం తనిఖీలు చేశారు. బుధవారం సాయంత్రం వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి, వైద్య విధానంలో అవలంబిస్తున్న పద్ధతులను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా వైద్యశాల నందు ప్రమాణాలు సరిగా ఉన్నాయా, లేవా, వైద్య శాల పరిసరాలు తదితర అంశాలను పరిశీలించారు. రెండు రోజుల ప్రమాణాల పరిశీలన అనంతరం గురువారం సాయంత్రం వైద్యశాల నందు పాటిస్తున్న విధానాలను, రికార్డుల నిర్వహణను తనిఖీ బృందం అభినందించారు. ఈ తనిఖీ బృందం అందించిన నివేదికల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నుండి భవిష్యత్తులో నాణ్యతా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు నిధులు విడుదలవుతాయని మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బృందంలోని వైద్యులు డాక్టర్ సుగుణ, జెవెది, జిల్లా అధికారులు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డి. సీతారామ్, నిలోహని, ఉపేంద్ర, డాక్టర్ చందన, స్థానిక వైద్యులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ హాఫీజ, డాక్టర్ భవ్యశ్రీ, సీహెచ్ఓ డి. కళావతి, పొట్టెమ్మ, నిర్మల, నాగేశ్వరరావు, ప్రకాశరావు, కృష్ణవేణి, కృష్ణ, వాసు, కరీముల్లా, రవికుమార్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 21వ నవరాత్రి మహోత్సవాలకు భూమి పూజ



సత్తుపల్లి, ఆగస్టు 09, (ప్రభాతవార్త):

సత్తుపల్లి జేవీఆర్ పార్కు ఎదురుగా ఉన్న గణపతి ఉత్సవాల ప్రదేశం వద్ద ప్రతి ఏడాది శ్రీ ప్రసన్న గణపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవ కమిటీ 21వ నవరాత్రి మహోత్సవాలకు గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా పిడమర్తికి చెందిన బ్రహ్మశ్రీ యలమంచిలి కృష్ణమూర్తి, శివాచార్యులు తన బృందంతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భూమి పూజతో పాటు వాస్తు పూజ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు హాజరవగా, చైర్మన్ మహేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 19 నుంచి 29 వరకు నిర్వహించే గణపతి నవరాత్రి మహోత్సవాలలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు, దర్శన కార్యక్రమాలకు సంబంధించిన మండప నిర్మాణ కార్యక్రమ పనులు నేటి నుండి ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మల్లూరు రాజు, చల్లగుళ్ల నర్సింహారావు, శ్రీ పసన్న గణపతి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీలు చలసాని సాంబశివరావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, గాదిరెడ్డి రాంబాబు రెడ్డి కూసంపూడి శ్రీనివాసరావు, ఏకాదశ మూర్తి, ఎస్‌పిజిసిటి పిఎస్‌టి మొండ్రు క్రాంతి కుమార్, ఎస్. రవి రాజు, కంచర్ల రవి, ఎస్‌జియుసి చెందిన పీఎస్‌టిలు కూసంపూడి కళ్యాణ్ రామ్, వంగరి రాకేష్, డి. మహేష్, ట్రస్టు కో ఆర్డినేటర్ జివి. లింగారెడ్డి, ప్రసన్న గణపతి పీఠము, సత్తుపల్లి దసరా ఉత్సవ కమిటీ సత్తుపల్లి గణేష్ యూత్ ఇతర ఎస్పీజి సిటి అనుబంధ సంస్థల కార్యకర్తలు, ఎస్‌పిజిసిటి మేనేజింగ్ ఫౌండర్ ట్రస్టీలు,ఫౌండర్ మెంబర్స్, ట్రస్ట్ మెంబర్స్, ఎస్‌పిజిసిటి సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో అభివృద్ధి పనులకు రూ.58 కోట్ల 90 లక్షలు నిధులు మంజూరు

## నిధులు మంజూరు పట్ల సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే సండ్ర కృతజ్ఞతలు

సత్తుపల్లి, ఆగస్టు 09, (ప్రభాతవార్త):



సత్తుపల్లి నియోజకవర్గంలోగల ఐదు మండలాల్లోని పలు గ్రామాలలో హైలెవల్ బ్రిడ్జిలు మరియు చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు గాను నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 58 కోట్ల 90 లక్షల నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తూ గురువారం ఇందుకు సంబంధించిన ప్రభుత్వం నిధుల ఉత్తర్వులన ప్రకటించినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గురువారం పత్రికలకు తెలిపింది. నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైనటువంటి హైలెవల్ బ్రిడ్జిలు, చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి అడిగిన వెంటనే సకాలంలో పనులు మంజూరు చేసి నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆర్ అండ్ బి శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి ఎమ్మెల్యే సండ్ర నియోజ కవర్గ ప్రజల తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ దిగువ తెలిపిన గ్రామాలలో మంజూరైన నిధులు, ఏఏ పనులకు ఎంత కేటాయించారనే వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలోని తల్లాడ మండలం, నూతన కల్ నుండి గూడూరు గ్రామాల మధ్య రూ. 10 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు విడుదల, అలాగే లోకవరం టూ పెనుబల్లి గ్రామాల మధ్య రెండు హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణాలకు రూ. 15 కోట్లు నిధులు విడుదల, తల్లాడ మండలంలోని మిట్టపల్లి కట్టలేరు వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 3 కోట్ల 37 లక్షలు, అంజనాపురం రేజర్ల గంగదేవిపాడు వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 3 కోట్ల 37 లక్షలు, కలకొడిమ పెద్ద వాగు పై చెక్ డ్యామ్‌నిర్మాణానికి రూ. 2 కోట్ల 83 లక్షలు, పినపాక కట్టలేరు వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 3 కోట్ల 73 లక్షలు, రంగంబంజర్ జలవాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 1 కోటి 66 లక్షలు, కుర్నవల్లి కట్టలేరు వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 8 కోట్ల 94 లక్షలు, కుర్నవల్లి పెద్దవాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 2 కోట్ల 32 లక్షలు, అదే విధంగా కల్లూరు మండలం,యజ్ఞనారాయణపురం పెద్ద వాగు పై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 3 కోట్ల 93 లక్షలు, తాళ్లూరి వెంకటాపురం పెద్దవాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 1 కోటి 65లక్షలు, పేరువంచ కాంత్రవాణి వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 2 కోట్ల 15 లక్షల చొప్పున పై గ్రామాలకు చెందిన పనులకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తెలిపింది.



# ముగిసిన గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ గడువు

తల్లాడ, ఆగస్టు 10, (ప్రభాతవార్త)

గత నాలుగు రోజుల నుండి తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న గృహలక్ష్మి లబ్దిదారుల దరఖాస్తుల స్వీకరణ గురువారం సాయంత్రంతో ముగిసింది. ఈ మేరకు మండలంలోని వివిధ గ్రామాల నుండి దరఖాస్తులు చేసుకోవటం కోసం తహశీల్దార్ కార్యాలయానికి తరలిరాగా తహశీల్దార్ బి. రవికుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.




# రాగి జావా పథకాన్ని ప్రారంభించిన లక్కినేని



కల్లూరు, ఆగస్టు 10, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పేద విద్యార్థినీ విద్యార్థులకు ప్రవేశపెట్టిన రాగి జావ పథకాన్ని కల్లూరు బాలికోన్నత పాఠశాల నందు కల్లూరు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు డాక్టర్ లక్కినేని రఘు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థి విద్యార్థునులకు మధ్యాహ్న భోజనంతో పాటు రక్తహీనతలను తొలగించుటకు వారికి అన్ని రకాలుగా కలిగిన బలవర్ధకమైన పదార్థాలు రాగి జావ ద్వారా అందుతాయని, అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, మన స్థానిక నేత, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్ని రంగాలలో మన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, టీచర్లు, స్థానిక వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

# మృతిచెందిన జవాన్ కుటుంబ సభ్యులకు సన్మానం



కల్లూరు, (ప్రభాతవార్త)

లింగాల గ్రామపంచాయితీకి చెందిన మేకల సునీల్‌బాబు ఆర్మీలో జాబ్ చేస్తూ మధ్యప్రదేశ్‌లోని ఝాన్సీలో విధి నిర్వహణలో గుండెపోటుతో మృతిచెందారు. ఈ మేరీ దేశ్, మేరీ మాటి కార్యక్రమంలో మేకల సునీల్‌బాబు తల్లిదండ్రులైన మేకల సీమోలు, కమ్మలమ్మ దంపతులను గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్, ఉప సర్పంచ్ రమాదేవి, కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.పాలెంలో గడపగడపకు కొండూరు



సత్తుపల్లి, ఆగస్టు 09, (ప్రభాతవార్త):

సధాశివునిపాలెంలో కాంగ్రెస్‌పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు, కొండూరు సుధాకర్ గురువారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. s కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుకు రూ. 2 లక్షలు ఒకే విడతలో రుణ మాఫీ, రైతుకు, కౌలు రైతుకు ఎకరాకు రూ. 15 వేలు పెట్టుబడి సాయంగా అందించనుందని, 18 సంవత్సరాలు పైబడిన యువతులకు ఉచిత ఎలక్ట్రికల్ స్కూటర్, మహిళలకు రూ. 500 సిలిండర్, ఇందిరమ్మఇళ్లకు రూ. 5 లక్షలు, వృద్ధాప్య పింఛను రూ. 4 వేలు, ఒకే ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే ఇద్దరికి కలిపి రూ 5 వేలు పింఛను తదితర ఆకర్షణీయమైనటువంటి కాంగ్రెస్ మ్యాన్ ఫెస్టోలో అ పథకాలు ప్రజలకు అందించనున్నామని కొండూరు వివరించారు. తాను జిల్లా స్థాయి ఉద్యోగాన్ని సైతం వదిలేసి ప్రజా సేవ చేయాలని వచ్చిన నన్ను దీవించాలని కోరారు. ఆయన వెంట గౌరిగూడెం సర్పంచ్ మంద పాటి ముత్తారెడ్డి, ఎంపిటీసీ ఇర్ప కృష్ణారావు, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, మందపాటి ప్రసాద్‌రెడ్డి, మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, దుబ్బాకు చందు, కొత్తూరు కోటేశ్వరరావు, మందపాటి రవీందర్‌రెడ్డి , కంభంపాటి రాఘవులు, చిల్లగుండ వెంకటేశ్వరరావు, వడ్ల రామారావు, గొర్ల నర్సి రెడ్డి, చాట్ల లక్ష్మయ్య, పలువురు పార్టీ నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందాళతోనే పాలేరు అభివృద్ధి సాధిస్తోంది

**-మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం**

*నేలకొండపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):*



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి నాయకత్వంలో పాలేరు నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. గురువారం ముజ్జుగూడెంలోని తన స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిస్తున్న రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వంను ప్రజలు బాగా ఆదరిస్తోన్నారని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు గాను ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి తన సొంత డబ్బులు కోట్లాది రూపాయలతో పాటు ప్రభుత్వ నిధులను కూడా కలిపి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన చెప్పారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండలంలో పిఎంజిఎస్‌వై క్రింద రూ.13 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణం జరుగుతోందని ఆయన చెప్పారు. అలాగే, ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి గువ్వలగూడెం గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నేషనల్ హైవేకు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కూడా పూర్తి కావస్తుందన్నారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి అసెంబ్లీలో అడిగినదే తడవుగా ముఖ్యమంత్రి కేసిఆర్ వెంటనేతిరుమలాయపాలెం హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్‌గా మార్చనున్నారని ఆయన చెప్పారు. అలాగే, పాలేరు నియోజకవర్గంలోని రైతాంగం కోసం ఆరు చెక్‌డ్యామ్‌లను ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి మంజూర్ చేయించారని ఆయన చెప్పారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఊటవాగుతండా చెక్‌డ్యామ్ నిర్మాణంకు రూ.6కోట్ల 75లక్షలు, కూసుమంచి మండలంలోని జక్కేపల్లి వద్ద చెక్‌డ్యామ్ నిర్మాణం కోసం రూ.5కోట్ల 79లక్షలు, నేలకొండపల్లి మండలంలోని చెన్నారం వద్ద చెక్‌డ్యామ్ నిర్మాణం కోసం రూ.6కోట్ల 65లక్షలు, పైనంపల్లి వద్ద చెక్‌డ్యామ్ నిర్మాణం కోసం రూ.4కోట్ల 33లక్షలు, సదాశివపురం వద్ద చెక్‌డ్యామ్ నిర్మాణం కోసం రూ.2కోట్ల 55లక్షలు నిధులతో నిర్మించేందుకు మంజూర్ చేయించారని ఆయన చెప్పారు. రైతాంగం సంక్షేమం కోసం దాదాపు రూ.13కోట్ల నిధులను మంజూర్ చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, మంగాపురంతండా సర్పంచ్ భూక్య సుధాకర్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నల్లాని మల్లిఖార్జున్, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, కొండా కనకప్రసాదు, నంబూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ప్లేట్‌లు, గ్లాసులు పంపిణీ



*నేలకొండపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):*

భైరవునిపల్లి, నేలకొండపల్లి, సదాశివపురం, అనాసాగరం, ముజ్జుగూడెం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల విద్యార్థులకు కందాళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి కుమార్తె దీప్తి ప్లేట్‌లు, గ్లాసులు పంపిణీ చేసారు. అలాగే, ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన నేలకొండపల్లి, సదాశివపురం, అనాసాగరం గ్రామాలకు చెందిన మృతులకు సంబంధించిన కుటుంబాలకు ఒక్కో మృతుడికి గాను రూ.10వేలు నగదు ఆర్థిక సహాయంను ఆమె అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్ మేళ్ళచెరువు అరుణ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, మంగాపురంతండా సర్పంచ్ భూక్య సుధాకర్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, నల్లాని మల్లిఖార్జున్, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, కొండా కనకప్రసాదు, నంబూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు 'కూలిబందు' ఇవ్వాలి




*నేలకొండపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):*

భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మికులకు కూలిబందు ప్రకటించి రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం ఆసంఘం నాయకుడు దుగ్గి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ రెక్కల కష్టంతో సమాజ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యవసాయ కూలీలు నేడు చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలను గడుపుతున్నారని ఆయన చెప్పారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరల వలన వ్యవసాయ కూలీలకు వచ్చే ఆదాయం ఏమాత్రం సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందటం లేదని ఆయన చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం పది లక్షలు చొప్పున ఆర్థిక సహాయం అందచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి దుగ్గి వెంకటేశ్వర్లు, నాయకులు మందడపు మురళీకృష్ణ, పోతనబోయిన పెరుమాళ్ళు, వెంకటేశ్వర్లు, ఎం.లక్ష్మి, నబీ, మల్లేశ్వరరావు, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఆశాదీపం యుటీఎఫ్

*కామేపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):*



కామేపల్లి మండలంలో యుటీఎఫ్ 50వ,ఆవిర్భావ దినోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు సంఘ పతాకాన్ని సీనియర్ నాయకులు కుందూరు వెంకటరెడ్డి ఆవిష్కరించారు.సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలు,సమస్యల పరిష్కారంను వివరించారు.భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం.నరసింహారావు, ప్రధాన కార్యదర్శి వట్టికొండ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు హెచ్.శ్రీనివాసరావు, కామేశ్వరరావు, ధర్మా, దేవేందర్, వెంకన్న, ఎన్.శ్రీనివాసరావు, ఎం.పద్మ, మురళి, తులసీదాస్, బి.కృష్ణలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు కనకయ్య విగ్రహావిష్కరణ

*తిరుమలాయపాలెం, ఆగస్టు 10, (ప్రభాతవార్త) :*

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ జడ్పీటీసీ సభ్యుడు కనకయ్య మొదటి వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ జరుగుతుందని కనకయ్య కుమారుడు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. మండల పరిధిలోని జూపెడ గ్రామానికి చెందిన కనకయ్య తను నమ్మిన కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల ఆయన ఎంతో కృషి చేశారని , తుది శ్వాస వరకు కట్టుబడి ఉన్నాడన్నారు. జడ్పీటీసీగా మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు ఎన్నో సేవలు అందించారని ఆయన సేవలకు గుర్తుగా జూపెడ తన నివాసం వద్ద శుక్రవారం విగ్రహావిష్కరణ జరుగుతుందని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికలలో పాలేరులో సిపిఎంను గెలిపించండి



*నేలకొండపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):*

రానున్న ఎన్నికలలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో సిపిఎం పార్టీని ప్రజలు గెలిపించాలని నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి లోని సుందరయ్యచౌక్, గడ్డమీది బజార్, ఎస్సీకాలనీలలో పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఎం పార్టీ అనే కార్యక్రమంలో భాగంగా సిపిఎం శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికై ముద్రించిన కరపత్రాలను వారు ప్రజలకు పంపిణీ చేస్తూ చైతన్యవంతం చేసారు. ఈ కార్యక్రమం లో పట్టణ సిపిఎం నాయకులు కూచిపూడి శ్రీదేవి, భాగ్యలక్ష్మి, వెంకటమ్మ, కొలికపొంగు వెంకన్న, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండకు నూతన 108 వాహనం

*ముదిగొండ, ఆగస్టు 10, (ప్రభాతవార్త) :*

ప్రభుత్వం కేటాయించిన నూతన 108 వాహనాన్ని ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పూజలు నిర్వహించారు. 108వాహనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటుందని మండల ప్రజలు అత్యవసర సమయంలో ఈ వాహనాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు కొత్తా జనార్ధనరావుకు సన్మానం



*నేలకొండపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):*

బిజెపి ప్రభుత్వ ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు ఆజాదికా అమృత్ మహోత్సవం, మేరీ మాటీ, మేరీ దేశ్ కార్యక్రమాలలో భాగంగా మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం నేలకొండపల్లి గ్రామంకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కొత్తా జనార్ధనరావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఎస్‌కే.షరీఫుద్దీన్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్‌గౌడ్, మండల బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బోదకాలు వ్యాధి రాకుండా కృషి చేయాలి

*నేలకొండపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):*

బోదకాలు వ్యాధి రాకుండా నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనిఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. గురువారంనేలకొండపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బోదకాలు నిర్మూలన కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. బోదకాలు రాకుండా ఉండేందుకు గాను ప్రతి ఒక్కరు వారి వయస్సును బట్టి ఆల్బెండజోల్ మాత్రలును వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పలువురికి ఆల్బెండజోల్ మాత్రలును వేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కొమ్ము రాజేష్, స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్, ఐజిఎస్ ఏపివో సునిత, హెచ్ఇవోలు వీరన్న, చంద్రశేఖర్, హస్పిటల్ సిబ్బంది తదితరులు



## కోలిండియా అనుబంధ బొగ్గు సంస్థల డైరెక్టర్లతో సీఎంపీఎఫ్‌వో కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్

**కొత్తగూడెం, ఆగస్టు 10 – ప్రభాతవార్త:**

కోలిండియా అనుబంధ అన్ని బొగ్గు సంస్థల డైరెక్టర్స్ (పర్సనల్)తో సీఎంపీఎఫ్‌వో కమీషనర్‌తో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో సింగరేణి డైరెక్టర్ (పా) బలరాం పాల్గొన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి డైరెక్టర్ బలరాం సీఎంపీఎఫ్‌వో కమిషనర్ మిశ్రాతో మాట్లాడారు. కోలిండియా అనుబంధ అన్ని బొగ్గు సంస్థల డైరెక్టర్లతో దేశ వ్యాప్తంగా బొగ్గుగని ఉద్యోగులందరూ వారివారి సీఎంపీఎఫ్ బ్యాలెన్స్ వివరాలను తెలుపుటకు, ఆ పోర్టల్ అందరికీ అందుబాటులో తెచ్చుటకు కోల్ కంపెనీలు ఇవ్వాల్సిన సభ్యుల వివరాలను పొందుపర్చేందుకు కావాల్సిన ఉద్యోగుల వివరాలను గురించి ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సింగరేణి ఇపనపటికే 93 శాతం ఉద్యోగుల పూర్తి వివరాలను ఇచ్చారని ఇదే విధంగా కోలిండియా అనుబంధ సంస్థలు కూడా ఇచ్చినట్లైతే అతి త్వరలో పోర్టల్ ఏర్పాటు పూర్తి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌తో పాటు జీఎం బసవయ్య, ఏజీఎంలు శ్రీనివాసరావు, ముకుంద సత్యనారాయణలు పాల్గొన్నారు.

## భారీగా బంగారు నగలు స్వాధీనం



### పోలీసుల అదుపులో నిందితుడు

### - వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 10 – ప్రభాతవార్త:**

జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి ఎస్సై తన సిబ్బందితో బుధవారం సాయంత్రం ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి సదరు వ్యక్తి సంచి పట్టుకొని ఆటో నుంచి దిగి పారిపోతుండగా వెంబడించి అతన్ని పట్టుకున్నారు. అనంతరం అతన్ని ఫింగర్ ప్రింగ్ డివైస్ ద్వారా చెక్ చేయగా అనిశెట్టిపల్లికి చెందిన అతని పేరు తంబల్ల నితిన్ అలియాస్ రాజుగా గుర్తించారు. అతని ఇంటికి వెళ్లి సోదా చేసి చోరీ సొత్తు అయిన కొన్ని బంగారు ఆభరణాలను రికవరీ చేశారు. గతంలో ఇతనిపై సిద్దిపేట, కరీంనగర్, కొత్తగూడెం జిల్లాల్లో నమోదైన 13 కేసుల్లో జైలుకెళ్లి ఐదు నెలల క్రితం విడుదల అయ్యాడు. ఇతనిపై లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షిట్ నమోదు కాబడింది. జైలు నుంచి విడుదలైన తర్వాత మరలా ఇతనిపై 20 కేసులు నమోదు కాబడ్డాయి. ఇతనిపై రైల్వేలో 13 కేజులు, లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో 2, చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో 3, సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌లో 2 కేసులు నమోదైంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను ఎస్పీ వివరించారు. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, విజయవాడ రూట్‌లో తిరిగే రైళ్లలో రాత్రి సమయాల్లో ఎక్కి ప్రయాణీకులు నిద్రించిన తర్వాత వారి బ్యాగులను చోరీ చేసి వాటిలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను అపహరించేవాడు కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇండ్లను రెక్కీ చేసి చోరీలకు పాల్పడుతు చోరీ సొత్తును ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల్లో తాకట్టుపెట్టి విలాసవంతమైన జీవితానికి అలవాటు పడ్డాడు. రైల్వే కేసుల్లోని 23.7 తులాలు బంగారు సుమారు రూ.14,22,000, జిల్లా కేసులకు సంబంధించి 9.6 తులాలు బంగారు ఆభరణాలు విలువ రూ.5,76,000, 187 తులాల వెండి ఆభర ణాలు సుమారు రూ.1,40,000 స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇంకా తాకట్టులో ఉన్న చోరీ సొత్తు సుమారు 11,75 తులాల బంగారం రూ.7,05,000 రికవరీ చేయాల్సి ఉంది. మొత్తం చోరీ సొత్తు విలువ రూ.28,43,000. ఇతనిని జుడీష్యియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగింది. నిందితుడిని పట్టుకున్న ఎస్సైలు ప్రవీణ్, సుమాన్, సంతోష్, రాజమౌళి, హెడ్ కానిస్టేబుళ్ల రమణ, రఘు రామిరెడ్డిలను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో డీఎస్పీ రెహమాన్, సీఐ రమాకాంత్, ఎస్సైలు సంతోష్, రాజమౌళి పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా

**కొత్తగూడెం, ఆగస్టు 10 – ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రంగరంగ వైభవంగా నిర్వహించేందుకు మైదానాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. వేడుకలు నిర్వహణపై గురువారం కలెక్టర్ పట్టణంలోని ప్రగతి మైదానం, హేమచంద్రాపురం లోని పోలీస్ మైదానాన్ని పరిశీలించారు. వచ్చే అతిథు లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంక్షేమ శాఖల అధికారులు, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసేందుకు స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మైదానంలో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని అన్నారు. ఆమె వెంట అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్ రాజు, ఏఎస్పీ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# శిక్షణ ముగించుకున్న డీడీఆర్ఎఫ్

### -వరదలను ఎదుర్కొని, ఆపదలో ఉన్న ప్రజల ప్రాణాలను రక్షించడానికి సిద్ధం

### -వివరాలు వెల్లడించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్



**భద్రాచలం, ప్రభాతవార్త:**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆధ్వర్యంలో 50 మంది భద్రాచలం పోలీసు సిబ్బందైన డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(డిడిఆర్ఎఫ్), భద్రాచలం టౌన్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ, వరదలలో చిక్కుకొని నీళ్లు త్రాగి ప్రాణపాయస్థితిలో ఉన్న వారికి ఏ విధంగా ఫస్ట్ ఎయిడ్ చేయాలో తర్ఫీదు ఇవ్వడం జరిగింది. శిక్షణ ఇచ్చుటకు ఎన్‌డీఆర్ఎఫ్ టీం నుండి సత్యనారాయణ ఇన్‌స్పెక్టర్, వారి సిబ్బంది, అదేవిధంగా సిపిఆర్‌పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా డాక్టర్ చైతన్య, మధులతో శిక్షణ ఇవ్వడం జరిగింది. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(డిడిఆర్ఎఫ్) ఏర్పాటు చేసి గురువారం శిక్షణను పూర్తి చేసుకోవడంతో పాటు వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విపత్కర పరిస్థితులలో సహాయ సహకారాలు అందించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(డీడీఆర్ఎఫ్) బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఏఎస్పి పరితోష్ పంకజ్ వెల్లడించారు. అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాల బారిన పడిన వారిని రక్షించేందుకు జిల్లా పోలీసు శాఖలో పనిచేసే 18 మందికి ప్రత్యేకంగా ఎన్‌డీఆర్ఎఫ్ వారితో శిక్షణను ఇప్పించి, ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ బృందానికి రెస్క్యూ ఆపరేషన్ చేయడానికి ఉపయోగించే అన్ని రకాల పరికరాలను అందించడం జరిగింది. ఇందులో భాగంగానే ముఖ్యంగా వరదలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి ఉపయోగించే 12 మంది సామర్థ్యం గల ఇన్‌ఫ్లాటబుల్ రబ్బర్ బోట్(ఐఆర్‌బీ)



అందించి దీనిపై పూర్తి శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈ బృందం భద్రాచలం ఏ ఎస్పీ ఆధ్వర్యంలో నిరంతరం అందుబాటులో ఉంటుంది. విపత్తుల సమయాల్లో పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలియ జేయడానికి ఇటీవల సంభవించిన వరదల సమ యంలో పోలీసులు చేపట్టిన చర్యలే నిదర్శ నమని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజురెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివా సరావు, కొత్తగూడెం 1 టౌన్ ఎస్ఐ ఎస్ఐ శ్రీణివాస్, ఆర్ఎస్ఐ సుమంత్, సిబ్బంది పాల్గొన్నారు.